అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 124 మంగళవారం 10-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00



రాష్ట్రంలో జరిగిన వేర్వేరు అగ్నిప్రమాదాలపై సీఎం ఆరా

- రాజాం, గన్నవరం, తిరువూరులో అగ్నిప్రమాద ఘటనలు
- రాజాంలో ఆటోమొబైల్ షోరూమ్ దగ్ధం.. భారీగా ఆస్తినష్టం
- దీపావళి టపాసుల నిప్పురవ్వలతో షోరూమ్‌లో చెలరేగిన మంటలు
- గన్నవరంలో ఫర్నిచర్ దుకాణానికి వ్యాపించిన అగ్నికీలలు
- తిరువూరులో షార్ట్ సర్క్యూట్‌తో మరో దుకాణం దగ్ధం

2లో

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయో ఫలితాలు నిరూపించాయి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి 58.9 శాతం ఓట్లు
- 2024 ఎన్నికలతో పోలిస్తే మరో 3.6 శాతం పెరిగిన ప్రజాదరణ
- వంద పట్టణ స్థానిక సంస్థల్లో 94 చోట్ల కూటమి జయభేరి
- 28 జిల్లాల పరిషత్‌లలో 27 కూటమి కైవసం
- 659 జెడ్పీటీసీ స్థానాల్లో 575 చోట్ల విజయం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో 58.9 శాతం ఓట్లతో కూటమి చారిత్రక విజయం
- వంద పట్టణ స్థానిక సంస్థల్లో 94 చోట్ల పాగా వేసిన కూటమి పార్టీలు
- 28 జిల్లాల్లో 27 జెడ్పీలను గెలుచుకుని గ్రామీణ ప్రాంతాల్లోనూ తిరుగులేని ఆధిపత్యం
- మేయర్లు, చైర్‌పర్సన్లలో మహిళలకు 60 శాతం, వెనుకబడిన వర్గాలకు 62.9 శాతం ప్రాతినిధ్యం
- సీఎం చంద్రబాబు



అమరావతి, **సత్యదీపిక ఉదయం**
ప్రజాస్వామ్యబద్ధంగా, అత్యంత స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజా తీర్పు ఏ విధంగా ఉంటుందో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిరూపించాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎటువంటి భయభ్రాంతులు, ప్రలోభాలు లేకుండా ప్రజలు తమ ఓటు హక్కునువినియోగించుకున్నారని, అందుకే కూటమికి ఇంతటి అపూర్వమైన విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, ఓట్ల సరళి, అభ్యర్థుల ఎంపికలో చూపిన సామాజిక న్యాయాన్ని గణాంకాలతో సహా ముఖ్యమంత్రి సమగ్రంగా విశ్లేషించారు.పులివెందులలో దశాబ్దాల తర్వాత స్వేచ్ఛా వాయువులు ప్రజాస్వామ్యం

మిగతా 2లో

సీఐఐ సదస్సు కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు



ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు
ఏర్పాట్లపై ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్‌తో మంత్రి సమీక్ష
అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

2లో

ఓటీ, ఐసీయూలకే ప్రత్యేక దుస్తులు పరిమితం కావాలి

- విధులు ముగిశాక ఇతర ప్రాంతాల్లో తిరగకూడదు
- ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు డీఎంఈ ఆదేశాలు



2లో

తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు చర్యలు



- తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం.. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు
- కిలో బియ్యం ధర కనిష్ఠం రూ.66.. గరిష్ఠం రూ.79గా నిర్ణయం
- బీపీటీ, కేఎన్ఎం రకాల బియ్యం ధర రూ.66గా ఖరారు
- తెలంగాణ సోనా బియ్యం కిలో రూ.74గా నిర్ణయం

2లో

ఏఐ ఆధారిత సైబర్ దాడులపై బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలి

- భారీ ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక నిఘా పెట్టాలి: సీపీ సజ్జనార్
- బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సైబర్ భద్రతను బలోపేతం చేసుకోవాలి
- పాత సాఫ్ట్‌వేర్లు, భద్రతా లోపాలనే లక్ష్యంగా చేసుకుంటున్న హ్యాకర్లు
- ఏఐ ఏజెంట్లతో నెట్‌వర్క్ లోపాలను గుర్తిస్తున్న సైబర్ నేరగాళ్లు
- మ్యూల్ ఖాతాల్లోకి కోట్ల రూపాయలు మళ్లిస్తున్న హ్యాకర్లు
- వినియోగంలో లేని పాత ఏపీఐలను తొలగించాలని సూచన



2లో

చర్చలు, దౌత్యంతోనే యుద్ధానికి పరిష్కారం..

జెలెన్‌స్కీతో ఫోన్‌లో మోదీ



- రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత పరిష్కారమే మార్గమన్న ప్రధాని మోదీ
- చర్చలు, దౌత్యంతోనే సంక్షోభానికి ముగింపు పలకాలని సూచన
- యుద్ధం ముగింపునకు భారత్ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టీకరణ
- మానవతా దృక్పథానికే భారత్ అత్యంత ప్రాధాన్యం
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ద్వైపాక్షిక అంశాలపై చర్చ
- అబుధాబి సమావేశం సన్నాహాలను మోదీకి వివరించిన జెలెన్‌స్కీ
- ఉద్రిక్తతల తగ్గింపునకు రష్యా కూడా ముందుకు రావాలన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు
- యుద్ధాన్ని కొనసాగించే సమయం కాదు.. ముగించాల్సిన సమయమన్న మోదీ
- ఇరు దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేసుకునే అంశాలపై చర్చ
- శాంతి ప్రయత్నాలకు భారత్ అండగా ఉంటుందని పునరుద్ఘాటన

వివరాలు 2లో

ఏపీ పారిశ్రామిక ప్రగతికి నూతన దశదిశ

-నేవిగేటింగ్ న్యూవరల్డ్ ఆర్డర్ థీమ్‌తో సీఐఐ సమ్మిట్

-వాణిజ్యం నుంచి క్వాంటం వరకూ ఆరు అంశాలపై చర్చ -58 దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధుల హాజరు

-ఇప్పటికే 6 ప్రాంతీయ సదస్సుల్లో రూ.86వేల కోట్ల ఒప్పందాలు

-నవంబరు 12, 13వ తేదీల్లో విశాఖ వేదికగా 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు

-ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు అమిత్ షా, పీయూష్ గోయెల్, దిగ్గజ కంపెనీల చైర్మన్‌లు, సీఈఓలు

- 'నేవిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్' థీమ్‌తో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో అంతర్జాతీయ పెట్టుబడుల పండుగ
- 58 దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధుల హాజరు
- 16 మంది విదేశీ మంత్రులు, 40 మంది అంతర్జాతీయ ప్రతినిధుల భాగస్వామ్యం
- ముఖ్య అతిథులుగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- ముఖ్యమంత్రి చంద్రబాబు సహాధ్యక్షతన కీలక చర్చలు
- వాణిజ్యం, పెట్టుబడులు, క్వాంటం టెక్నాలజీపై విస్తృత మేధోమథనం
- సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, సాంకేతిక రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం
- 400కు పైగా బీటూబీ సమావేశాలు.. పరిశ్రమలతో ప్రభుత్వ చర్చలు
- సమాంతరంగా ఏపీ ఉమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్- 2026
- ఆరు ప్రాంతీయ సదస్సుల్లో 194 ఒప్పందాలు.. రూ.86,522 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు
- తద్వారా 1.47 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఇప్పటికే రాష్ట్రంలో ప్రారంభమైన రూ.6 లక్షల కోట్ల విలువైన 272 ప్రాజెక్టులు
- మరో రూ.17 లక్షల కోట్ల పెట్టుబడి ప్రాజెక్టులకు ప్రభుత్వ ఆమోదం



అమరావతి, **సత్యదీపిక ఉదయం**
: నేవిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్ థీమ్‌తో విశాఖ వేదికగా ఈ నెల 12,13వ తేదీల్లో రెండు రోజుల పాటు 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగనుంది. మారుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు నూతన దశాదిశ అందించేలా ఈ పెట్టుబడుల సదస్సు విశాఖలో ఆవిష్కృతం కానుంది. కేవలం పెట్టుబడుల ఆకర్షణకు మాత్రమే పరిమితం కాకుండా వాణిజ్యం నుంచి క్వాంటం వరకూ వివిధ అంశాలపై మేధోమథనం నిర్వహించి ఆ ఫలితాలను ముందుకు తీసుకెళ్లేలా ఈ భాగస్వామ్య సదస్సులో చర్చలు జరుగనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర హోం అమిత్ షా సహా కేంద్రమంత్రులు, అంతర్జాతీయ పారిశ్రామిక, వాణిజ్య దిగ్గజ కంపెనీల ప్రతినిధులు ఈ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కానున్నారు. దాదాపు 58 దేశాలకు చెందిన ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయో ఫలితాలు నిరూపించాయి

వెల్లివిరిస్తే ఫలితాలు ఎలా ఉంటాయో కడప జిల్లా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు.

విశాఖపట్నంలో 2.47 లక్షలు, విజయవాడలో 1.30 లక్షలు, గుంటూరులో 96 వేలకు పైగా మెజారిటీలతో నగరాలు కూటమిని ఆదరించాయన్నారు. ముఖ్యంగా దశాబ్దాల తర్వాత పులివెందులలో ఓటర్లు ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేశారని, ఫలితంగా 13,875 ఓట్ల భారీ మెజారిటీతో మున్సిపల్ చైర్‌పర్సన్ పదవితో పాటు 40 వార్డుల్లో 37 వార్డులను కూటమి కైవసం చేసుకుందని తెలిపారు.కడప కార్పొరేషన్‌లో 65,588 ఓట్ల ఆధిక్యంతో పాటు 66 వార్డుల్లో 64 స్థానాల్లో కూటమి అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారన్నారు. కడప జిల్లాలోని మొత్తం 9 పట్టణ స్థానిక సంస్థలనూ ప్రజలు కూటమి చేతిలో పెట్టారని, రౌడీ రాజకీయాలకు ప్రజలు శాశ్వతంగా చరమగీతం పాడారని పేర్కొన్నారు.

2024 కంటే పెరిగిన ప్రజాదరణ

పట్టణ, పరిషత్ ఎన్నికల్లో కలిపి కూటమి పార్టీలు (టీడీపీ, జనసేన, బీజేపీ) ఏకంగా 58.9 శాతం ఓట్లను సాధించాయని ముఖ్యమంత్రి తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి 55.3 శాతం ఓట్లు రాగా, తాజా ఎన్నికల్లో అది మరో 3.6 శాతం పెరగడం ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన ఆమోద ముద్ర అని పేర్కొన్నారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ ఓట్ల శాతం 39.81 నుంచి 33.56 శాతానికి పడిపోయిందని, ఆ పార్టీ 6.25 శాతం ఓట్లను కోల్పోయిందని వివరించారు.

కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల శాతంలో ఏకంగా 25.34 శాతం అంతరం ఉందన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో కూటమి 59.9 శాతం ఓట్లతో 94 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేయగా, జెడ్పీటీసీ ఎన్నికల్లో 57.6 శాతం ఓట్లతో 87.5 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం కూటమి ప్రభుత్వానికి పూర్తి మద్దతు పలికారనడానికి పట్టణాల్లో 65.7 శాతం, పరిషత్ ఎన్నికల్లో 62.83 శాతం పోస్టల్ బ్యాలెట్లు కూటమికే రావడమే నిదర్శనమని చెప్పారు.

పల్లె, పట్టణం... అంతటా క్లీన్‌స్వీప్

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 28 జిల్లాలకు గాను 27 జిల్లాల పరిషత్‌లను కూటమి తన ఖాతాలో వేసుకుందని చంద్రబాబు వెల్లడించారు. 659 జెడ్పీటీసీ స్థానాల్లో 575 స్థానాలను గెలుచుకోగా, అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, మార్కాపురం, పల్నాడు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో వైసీపీ ఖాతా కూడా తెరవలేకపోయిందన్నారు. ఎంపీటీసీల్లో మొత్తం 9,818 స్థానాలకు గాను 7,803 స్థానాలను గెలుచుకుని, రాష్ట్రంలో 90 శాతం మండల పరిషత్‌లను దక్కించుకునే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు.

ఇక పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం 100 మేయర్, చైర్‌పర్సన్ స్థానాల్లో కూటమి 94 చోట్ల విజయం సాధించింది. ఇందులో 13 మేయర్ పదవుల్లో 12, 87 చైర్‌పర్సన్ పదవుల్లో 82 దక్కాయి. పార్టీల వారీగా చూస్తే టీడీపీకి 70, జనసేనకు 20, బీజేపీకి 4 స్థానాలు లభించాయి. మొత్తం 3,941 వార్డుల్లో కూటమి 3,233 వార్డులను (82 శాతం) కైవసం చేసుకుంది. వైసీపీ కేవలం 4 మున్సిపాలిటీలకు, 558 వార్డులకే పరిమితమైందని, 22 పట్టణాల్లో ఆ పార్టీకి ఒక్క వార్డు కూడా దక్కలేదని వివరించారు.

సామాజిక న్యాయం – సరికొత్త నాయకత్వం:

అధికార వికేంద్రీకరణ, సామాజిక న్యాయంలో కూటమి కొత్త ప్రమాణాలు నెలకొల్పిందని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ నుంచి ఎన్నికైన 70 మంది మేయర్లు, చైర్‌పర్సన్లలో 42 మంది (60 శాతం) మహిళలేనని వివరించారు. పది మేయర్ పదవుల్లో విశాఖ, గుంటూరు, కడప, కర్నూలు, ఒంగోలు సహా ఎనిమిది నగరాలకు మహిళలే నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు 62.9 శాతం (44 స్థానాలు) ప్రాతినిధ్యం కల్పించామన్నారు.

రాజకీయాల్లోకి యువతను, విద్యావంతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించామని, టీడీపీ మేయర్లు, చైర్‌పర్సన్లలో 78.6 శాతం మంది ఉన్నత విద్యావంతులేనని సీఎం వెల్లడించారు.

సీఐఐ సదస్సు కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు

అమరావతి, విశాఖలో ఈ నెల 12, 13 తేదీల్లో జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. సీఐఐ సదస్సు ఏర్పాట్లపై విశాఖ జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ తో సోమవారం అమరావతి నుంచి జామ్ వేదికగా మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులు, ప్రజా ప్రతినిధులకు మంత్రి పలు సూచనలు చేశారు. అందరూ సమన్వయంతో పనిచేసి సదస్సును విజయవంతం చేయాలన్నారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సీఐఐ సదస్సు కోసం ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నాం. నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్, ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' థీమ్‌తో సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు సుమారు 59 దేశాల నుంచి ప్రతినిధులు, 15 మంది విదేశీ మంత్రులు హాజరవుతారు, మొత్తం 1,250 మందికి పైగా దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, సీఈఓలు, పాలసీ మేకర్లు హాజరవుతారు. వాణిజ్యం, గ్రీన్ ఎనర్జీ, క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీ ఇన్నోవేషన్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆరు కీలక రంగాలపై సదస్సులో ప్రధానంగా చర్చలు జరుగుతాయని మంత్రి తెలిపారు. వైసిపి పార్టీ హయాంలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందని నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర సమగ్ర ఆర్థిక, పారిశ్రామిక ప్రగతిని పరుగులెత్తించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.ం

చర్చలు, దౌత్యంతోనే యుద్ధానికి పరిష్కారం..

జెలెన్‌స్కీతో ఫోన్‌లో మోదీ

ఉక్రెయిన్ అధ్యక్షుడు ఓలోదిమిర్ జెలెన్‌స్కీకి ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఫోన్ చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కారం కనుగొనాలని ఆయన సూచించారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా చేసే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రస్తుత సంక్షోభంలో మానవతా కోణానికే భారత్ అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. అలాగే ఇరు దేశాల మధ్య వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకా రాన్ని మరింత బలోపేతం చేసుకునే అంశాలపైనా ఇద్దరు నేతలు చర్చించారు.

రష్యా కూడా ముందుకు రావాలి: జెలెన్‌స్కీ

మోదీతో ఫోన్‌లో మాట్లాడిన విషయాన్ని జెలెన్‌స్కీ 'ఎక్స్'లో వెల్లడించారు. తాజా దౌత్య పరిణామాలతో పాటు అబుధాబిలో జరగనున్న సమావేశానికి ఉక్రెయిన్ చేస్తున్న సన్నాహాల గురించి కూడా

మోదీకి వివరించానని ఆయన తెలిపారు. యుద్ధాన్ని ముగించేందుకు ఉక్రెయిన్ ముందుకు వెళ్తోందని, రష్యా కూడా అదే విధంగా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ముందుకు రావాలన్నారు. ఇది యుద్ధాన్ని కొనసాగించే సమయం కాదని, ముగించాల్సిన సమయమని మోదీ పలుమార్లు స్పష్టం చేసినట్లు జెలెన్‌స్కీ గుర్తుచేశారు.

ఏఐ ఆధారిత సైబర్ దాడులపై బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్, నవంబర్ 9: నగరంలో ఏఐ ఆధారిత సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు జారీ చేశారు.'నగరంలో ఏఐ ఆధారిత సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో.. బ్యాంకులు, క్విక్ కామర్స్, మొబిలిటీ సంస్థలు, సైబర్ భద్రతా వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలి. థర్డ్ పార్టీ మాడ్యూళ్లు, ఏపీఐ సేవలకు కూడా పటిష్ఠమైన భద్రత కల్పించుకోవాలి. పాత సాఫ్ట్‌వేర్లు, భద్రతా లోపాలు, కస్టమర్ పోర్టళ్లను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఏఐ ఏజెంట్ల సాయంతో నెట్‌వర్క్ లోపాలను గుర్తించి మ్యూల్ ఖాతాల్లోకి కోట్ల రూపాయలను హ్యాకర్లు మళ్లిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా.. వినియోగంలో లేని పాత ఏపీఐలను తొలగించి, సాఫ్ట్‌వేర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఉత్తమం. భారీ లావాదేవీలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలి. కేవైసీ తనిఖీలను తప్పనిసరిగా ఉన్నతాధికారుల అనుమతితోనే చేయాలి' అని సీపీ ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు చర్యలు



హైదరాబాద్, నవంబర్11: ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. బియ్యం ధరలు ఆకాశాన్ని తాకాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కనిష్ఠంగా కిలో బియ్యం ధర రూ.66గా.. గరిష్ఠంగా రూ.79గా నిర్ణయించింది.హెచ్ఎంటీ, జేఎస్ఆర్ బియ్యం గరిష్ఠ ధర రూ.79గా నిర్ణయించినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచితే చర్యలు తీసుకుంటామని బియ్యం వ్యాపారులు, రైస్ మిల్లు యజమానులను హెచ్చరించింది. దీని ఖచీవీ ధర రూ.66, తెలంగాణ సోనా రూ.74, ఎమీ రకం రూ.79గా నిర్ణయించినట్లు వెల్లడించింది.

బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు: చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ రాష్ట్రంలో బియ్యం కొరతపై వస్తున్న వార్తలు అవాస్తవమని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బియ్యం బస్తాపై ఎమ్మార్పీ (వీక్రా) దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కృత్రిమ కొరత సృష్టించే దళారులపై నిఘా ఉంచామని అన్నారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుంటామని హెచ్చరించారు.

రాష్ట్రంలో జరిగిన వేర్వేరు అగ్నిప్రమాదాలపై సీఎం ఆరా

అమరావతి, విజయనగరం జిల్లా రాజాం సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు అగ్నిప్రమాదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. రాజాంలోని ఓ ఆటోమొబైల్ షోరూమ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో భారీఎత్తున ఆస్తినష్టం జరిగింది. దీపావళి టపాసులు ప్రమాదవశాత్తు షోరూమ్‌పై పడి మంటలు అంటుకోవటంతో షోరూమ్ దగ్ధమైంది. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం చోటు చేసుకుంది. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేసినట్లు అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. కృష్ణా జిల్లా గన్నవరంలో బాణా సంచా కాలుస్తుండగా నిప్పు రవ్వలు ఎగిరిపడి ఓ ఫర్నిచర్ దుకాణానికి మంటలు అంటుకున్నాయి. తిరువూరులోని మరో దుకాణంలోనూ షార్ట్ సర్క్యూట్



జరిగి దుకాణం దగ్ధమైంది. మంటల కారణంగా ఆస్తినష్టం జరగటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. ఈ మూడు ఘటనలపై ఆరా తీసిన సీఎం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు.

ఓటీ, ఐసీయూలకే ప్రత్యేక దుస్తులు పరిమితం కావాలి

అమరావతి,ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో రోగులకు అంటువ్యాధులు వ్యాపించకుండా ఆపరేషన్ థియేటర్లు (ఓటీ), అత్యవసర చికిత్స విభాగాల (ఐసీయూ)లో విధులు నిర్వహించే వైద్యులు, పీజీ విద్యార్థులు, ఇంటర్న్‌లు, నర్సింగ్, ఇతర సిబ్బంది ప్రత్యేక దుస్తులను నిర్దేశిత ప్రాంతాలకే పరిమితం చేయాలని వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ విష్ణువర్ధన్ ఆదేశించారు. విధులు ముగిసిన తర్వాత అదే దుస్తులతో సాధారణ వార్డులు, ఓపీడీలు, కారిడార్లు, కార్యాలయాలు, క్యాంటీన్లు, ఆసుపత్రి ప్రాంగణాల్లో తిరగకూడదని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో ఇప్పటి వరకు మౌఖికంగానే ఆదేశాలున్నాయి. కీలకమైన ఈ విధానం అమలుపై లిఖితపూ ర్వకంగా తొలిసారిగా ఆదేశాలిచ్చారు. ఓటీ, ఐసీయూల్లో ఉపయోగించే ప్రత్యేక దుస్తులతో ఇతర ప్రాంతాల్లో తిరగడం వల్ల సూక్ష్మజీవులు వ్యాపించే ప్రమాదం ఉందని, ఆసుపత్రుల్లో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుందని పేర్కొన్నారు.

నిర్దేశిత ప్రాంతాలకే పరిమితం:

ఆపరేషన్ థియేటర్ సముదాయాలు, అన్ని ఐసీయూలు, ప్రసవ గదులు, క్యాథ్ ల్యాబ్‌లు, మార్పిడి చికిత్స విభాగాలు, సీసీఎస్‌డీ స్టెరైల్ జోన్‌లలో మాత్రమే ప్రత్యేక దుస్తులు ధరించాలి. సాధారణ వార్డులు, ఓపీడీలు, కారిడార్లు, లిఫ్టులు, వేచి ఉండే ప్రాంతాలు, కార్యాలయాలు, గ్రంథాలయాలు, క్యాంటీన్లు, వసతి గృహాలు, పార్కింగ్ ప్రాంతాలు, ఆసుపత్రి ప్రాంగణం వెలుపల వీటిని ధరించకూడదు. నిర్దేశిత ప్రాంతాల్లోకి ప్రవేశించే సమయంలో ప్రత్యేక దుస్తులు ధరించాలి. బయటకు వచ్చేటప్పుడు వాటిని తొలగించాలి. టోపీలు, మాస్కులు, షూ కవర్లను బయటకు వెళ్లే ముందు తొలగించాలి. ఓటీ, ఐసీయూలకు కేటాయించిన పాదరక్షలను ఇతర ప్రాంతాల్లో ధరించకూడదు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే ప్రత్యేక దుస్తులపై శుభ్రమైన, శరీరాన్ని పూర్తిగా కప్పే గౌన్ లేదా కోటు ధరించాలి. తిరిగి లోపలికి వెళ్లేటప్పుడు కొత్త ప్రత్యేక దుస్తులు ధరించాలి.

ఆసుపత్రి లాండ్రీలోనే శుభ్రం చేయాలి:

ఆసుపత్రి పర్యవేక్షకులు తగిన సంఖ్యలో ప్రత్యేక దుస్తులను అందుబాటులో ఉంచాలి. ఓటీ, ఐసీయూలకు వేర్వేరు రంగుల దుస్తులు కేటాయించాలని సూచించారు.

విపత్తు వేళ.. మీ సేవలు భేష్!

-ఏపీఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి డీజీపీ ప్రశంస
-అర్నబ్ తుపానులో సహాయక చర్యలకు గుర్తింపుగా రివార్డులు
-నిరంతర శిక్షణతో సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచన

అమరావతి, విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఏపీఎన్‌డీఆర్ఎఫ్) సిబ్బంది చూపిన ధైర్యసాహసాలు, సేవానిరతి పోలీసు శాఖకు గర్వకారణమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రశంసించారు. 'అర్నబ్-2026' తుఫాను సమయంలో సహాయక చర్యల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో రివార్డులు అందజేశారు.

అర్నబ్, మురసు తుపానుల సమయంలో విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్న ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఏపీఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది విశేషమైన ధైర్య సాహసాలను ప్రదర్శించి తీవ్రమైన గాలులు, భారీ వర్షాల్లోనూ బాధితులకు చేరువై ప్రాణాలను కాపాడటం అభినందనీయమని డీజీపీ పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి కర్తవ్య నిర్వహణలో చూపిన నిబద్ధత స్ఫూర్తిదాయకమన్నారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో సిబ్బంది ప్రదర్శించిన చొరవ వారి మానవతా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజలను కాపాడటంతోపాటు రహదారులపై కూలిన చెట్లు, విద్యుత్తు స్తంభాలను తొలగించి అత్యవసర సేవలు అందేందుకు మార్గం సుగమం చేశారని తెలిపారు.

328 మంది.. 11 బృందాలు:

రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆదేశాలతో 328 మంది అధికారులు, సిబ్బందితో కూడిన 11 ప్రత్యేక బృందాలు అక్టోబరు 27 నుంచి నవంబరు 1 వరకు తొమ్మిది జిల్లాల్లో సేవలందించాయి. బాపట్ల, కోనసీమ, కాకినాడ, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, పోలవరం, అనకాపల్లి జిల్లాల్లో సహాయక చర్యలు చేపట్టాయి.

ఏపీ పారిశ్రామిక ప్రగతికి నూతన దశదిశ

హాజరయ్యేందుకు ఇప్పటికే నమోదు చేసుకున్నారు. ప్రపంచ మార్కెట్లతో ఏపీ పరిశ్రమల్ని అనుసంధానించటమే లక్ష్యంగా ఈ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ పెట్టుబడులు, అంతర్జాతీయ వాణిజ్యం, సాంకేతిక భాగస్వామ్యాలకు ఆంధ్రప్రదేశ్‌ను కీలక కేంద్రంగా నిలిచేలా ఈ సదస్సులో చర్చలు, ఒప్పందాలు జరుగనున్నాయి. మారుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యం, సాంకేతికత, పరస్పర విశ్వాసం, నిపుణుల దార్శనిక ఆలోచనలకు ప్రాధాన్యమిస్తూ చర్చలు సాగనున్నాయి. ప్రపంచ దేశాలతో భారత ఆర్థిక భాగస్వామ్యానికి ప్రధాన వేదికగా ఈ సదస్సును 1995 నుంచి ఏటా నిర్వహిస్తున్నారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని డీపీఐఐటీతో కలిసి భారత పరిశ్రమల సమాఖ్య సీఐఐ ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఈ పెట్టుబడుల సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆతిథ్యం ఇస్తోంది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సమ్మిట్‌కు అధ్యక్షత వహించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. 58 దేశాల ప్రాతినిధ్యం, 16 మంది విదేశీ మంత్రులు, 40 మంది అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరు కానున్నారు. సింగపూర్, నేపాల్, కంబోడియా, మయన్మార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కెనడా, స్లోవాక్ రిపబ్లిక్, మారిషస్, మొజాంబిక్, ఈజిప్ట్, అల్జీరియా, టాంజానియా, గ్వాటెమాలా తదితర దేశాల ప్రభుత్వ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. విధ దేశాల రాయబారులు, పారిశ్రామిక ప్రముఖులు, సాంకేతిక నిపుణులతో పాటు వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్, ఏడీబీ, యునెప్ లాంటి సంస్థల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు హాజరు కానున్నారు. ఈ సదస్సులో భాగంగా 400 పైచిలుకు బిజినెస్ టు బిజినెస్ సమావేశాలు నిర్వహించనున్నారు. దీంతో పాటు ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపుల కోసం బీ టూ జీ సమావేశాలు కూడా జరుగనున్నాయి.

ఏపీ ఉమెన్ గ్రోత్ సమ్మిట్ 2026:

పెట్టుబడుల సదస్సులో భాగంగా ఈ నెల 11 తేదీన పారిశ్రామిక ప్రతినిధుల మధ్య ముందస్తు సమావేశాలు జరుగనున్నాయి. అదే రోజు రాత్రి 8 గంటలకు ముఖ్యమంత్రి అధికారిక విందు ఇవ్వనున్నారు. విశాఖలోని ఆంధ్రా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజి గ్రౌండ్స్ లో 12, 13 తేదీల్లో ప్రధాన సమావేశం నిర్వహించనున్నారు. దీనికి సమాంతరంగా ఏపీ ఉమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్ 2026 నిర్వహిస్తారు. 12 తేదీ ఉదయం 9.30 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పీయూష్ గోయెల్, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, మంత్రి నారా లోకేష్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రతినిధి రాబర్టో తదితరులు సీఐఐ భాగస్వామ్య సదస్సును ప్రారంభించనున్నారు. ఇక నవంబర్ 13, సాయంత్రం 4 గంటలకు సదస్సు ముగింపు కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, వాల్యూచైన్, క్వాంటం టెక్నాలజీ, సెమీ కండక్టర్ సహా నూతన సాంకేతికతలు, అంతర్జాతీయ సహకారం, నైపుణ్యాలు, గత పెట్టుబడుల సదస్సు సహా వివిధ సందర్భాల్లో ఒప్పందాలను పారిశ్రామిక ప్రాజెక్టులుగా మలిచేందుకు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మంత్రులు, అధికారుల కమిటీని నియమించింది.

జీలుగుమిల్లి మండలంలో వైఎస్సార్సీపీ ఘన విజయం

● వైయస్సార్సీపీకి ప్రత్యర్థులు జీర్ణించుకోలేని విజయం అందించిన

●ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపిన : మండల పార్టీ ప్రెసిడెంట్ చందా ప్రసాద్

జీలుగుమిల్లి నవంబర్ 9 :- (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) ఏలూరు జిల్లా పోలవరం నియోజక వర్గం జీలుగుమిల్లి మండల ప్రజలు వైఎస్సార్సీపీ వెంటే ఉన్నామని మరోసారి స్పష్టం చేశారని, పార్టీకి ఘన విజయం అందించిన ప్రతి ఒక్కరికీ మండల పార్టీ ప్రెసిడెంట్ చందా ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది వైఎస్ఆర్సిపి కి ప్రజాబలం లేదని కూటములోని అనైక్యత వల్ల వైఎస్ఆర్ సీపీ గెలిచిందని మాట్లాడుతున్నారు

ఈ సందర్భంగా ఆయన కూటమి నాయకుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కూటమి అత్యంత బలంగా ఉన్న సమయంలో సైతం, జీలుగుమిల్లి మండల ప్రజలు వైయస్సార్సీపీకి 3,300 పైచిలుకు భారీ మెజారిటీని అందించారనే వాస్తవాన్ని కూటమి నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఓటమికి స్వతంత్ర అభ్యర్థులు, రెబల్స్ కారణమని సీనియర్ నాయకులు అనడం హాస్యాస్పదమన్నారు. రెబల్ కాండిడేట్స్ కు రెండు పార్టీల నుండి క్రాస్ ఓట్లు వస్తాయని అవగాహన లేనట్టుంది అని అన్నారు. కేవలం మూడు చోట్ల మాత్రమే రెబల్స్ ఉన్నారంటున్న వారు, మిగతా ఆరు స్థానాలు ఎందుకు కోల్పోయారని ప్రశ్నించారు.

ముఖ్యంగా ఎలాంటి రెబల్స్ సమస్య లేని జడ్పిటిసి స్థానంలోనూ కూటమి అభ్యర్థి ఎందుకు ఓడిపోయిందో సమాధానం చెప్పాలన్నారు. ఓటమిని హుందాగా అంగీకరించి, పరిపాలనలో జరుగుతున్న లోపాలను ప్రజా వ్యతిరేకతను గమనించి సరిదిద్దుకుని ముందుకు వెళ్లాలని చందా ప్రసాద్ హితవు పలికారు. అది వదిలేసి " గెలుపు మాదే" అంటూ ప్రగాల్భాలు పలకడం ప్రత్యక్షంగా ప్రజా తీర్పును అవమానించడ మేనని ధ్వజమెత్తారు. జీలుగుమిల్లి



మండల ప్రజలు వైఎస్ఆర్సీపీకి అందించిన ఈ ఆదరణ చిరస్మరణీయమని రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే రీతిలో తమ పార్టీని ఆశీర్వదిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఎన్డీఏ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం...

●కూటమి నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి అనిర్వచనీయమంటూ వారందరికీ పాదాభివందనాలు తెలియజేసిన ఎమ్మెల్యే బండారు...

●రావులపాలెంలో ఆరు ఎంపీటీసీ స్థానాలను సామాన్యులు గెలుచుకోవడం ద్వారా చారిత్రాత్మక విజయం సాధించాం...

●ఎన్నికల ముందు వైసీపీ నాయకులు చేసిన దుష్ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టారు...

●2024లో జగన్ కు 11 స్థానాలు, నేడు కొత్తపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి 11 ఎంపీటీసీ స్థానాలు...

●మరింత అభివృద్ధి తో ప్రజల మనసులను గెలుచుకుంటూనే ఉంటాం...

●మీడియా సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...





కొత్తపేట, నవంబర్ 9.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఎన్డీఏ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనంగా నిలిచిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, భాజపా నేత తమలంపూడి రామకృష్ణారెడ్డి, ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణ రెడ్డి తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ముందుగా మండల,జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం, గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి పాలన నిరంతరం కొనసాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన డానికి దర్పణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కనిపిస్తుందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు జడ్పిటీసీలు, 86 ఎంపీటీసీ స్థానాలు ఉంటే 75 ఎంపీటీసీ స్థానాలు కూటమి తరపున తెలుగుదేశం, జనసేన, భాజపా అభ్యర్థులు కైవసం చేసుకున్నారన్నారు. నాలుగు జడ్పిటీసీలను కూటమి అభ్యర్థులు గెల్చుకున్నారన్నారు. ఈ విధంగా ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేనట్లుగా ఈనాడు కొత్తపేట నియోజకవర్గంలో ప్రజలు కూటమి అభ్యర్థులకు పట్టం కట్టారన్నారు. ఇప్పటికీ ఏడుసార్లు మండల పరిషత్ ఎన్నికలు జరగగా, ఆరుసార్లు పొందని ఫలితాలు సైతం తెలుగుదేశం, జనసేన, భాజపా తరపున ఎన్డీఏ కూటమి మంచి ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ఎన్టీ రామారావు 1986లో మండల వ్యవస్థ ఏర్పాటు చేశాక రావులపాలెం మండల పరిషత్ లో ఆరు దఫాలుగా తెలుగుదేశం పార్టీ గెలుచుకోవడానికి ప్రయత్నం చేసిందని అయితే సఫలం కాలేదన్నారు.40 సంవత్సరాల తర్వాత ఏడవ సారి జరిగిన ఈ మండల పరిషత్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి మండల పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకోవడమనేది చారిత్రాత్మక విజయంగా,గొప్ప రికార్డుగా ఎమ్మెల్యే అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీకి వెనుకబడిన తరగతులకు ఉన్న అనుబంధం ఎటువంటిదో అందరికీ తెలిసిందేనన్నారు. కనుక తెలుగుదేశం పార్టీ తరపున తొలిసారిగా దక్కిన రావులపాలెం ఎంపీపీ స్థానం వెనుకబడిన తరగతులకు చెందిన నాయకురాలికి దక్కడం మరింత సంతోషంగా కలిగిస్తుందన్నారు. రావులపాలెం మండల పరిషత్ లో 24 ఎంపీటీసీ స్థానాలు ఉంటే 17 స్థానాలు కూటమి కైవసం చేసుకుందన్నారు.

నవంబర్ 11నపరమేశ్వరును విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యే నెహ్రూకు ఆహ్వానం



గోకవరం, నవంబర్ 9, (సత్య దీపిక ఉదయం వీలైకరీ): గాజింగం సత్తిబాబు , పాలూరి బోసు బాబు ఆధ్వర్యంలో శివయ్య విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను రాజా విద్యాసంస్థలు అధినేత పట్నాల సూర్య ప్రకాషరావు , రమనాగలక్ష్మి దంపతులు , లక్మి సాయి జూయలర్స్ అధినేత పట్నాల నాగేంద్ర మర్యాదపూర్వ కంగా కలిసి ఆహ్వానించారు. ఈసందర్భంగా పట్నాల సూర్య ప్రకాషరావు మాట్లాడుతూ గోకవరం ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ పర్వవతవర్దిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం (శివాలయం)లో కోనేరు మధ్యలో ర్యాంపు వేసి మా తల్లిదండ్రులు పట్నాల పాపారావు శ్రీమతి ప్రభావతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేస్తున్న పరమేశ్వరును విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వానించామన్నారు. 11 తేదీ బుధవారం ఉదయం 8గంటలకు హోమం జరిపించి ,ఉదయం 10 గంటల 14 నిమిషాలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా శివుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. హిందువులు పవిత్రంగా భావించే కార్తీక మాసంలో జరుగు పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులు అందరూ పాల్గొని శివయ్య అనుగ్రహం పొందాలని పట్నాల సూర్య ప్రకాషరావు రమనాగలక్ష్మి దంపతులు తెలిపారు.

కూటమి అభ్యర్థులు అఖండ విజయం

●ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులు తీసుకున్న నూతన ప్రజాప్రతినిధులు.

●ఎంపీపీగా జనపరెడ్డి హిమ శైలు బాబు, జడ్పీటీసీగా టినా కేర్లిన్ లకుఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘన సత్కారం:



గోకవరం, నవంబర్ 9, (సత్య దీపిక ఉదయం వీలైకరీ): గోకవరం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నూతన ప్రజాప్రతినిధులు జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. గోకవరం మండలంలో ఎంపీపీ అభ్యర్థిగా విజయం సాధించిన జనపరెడ్డి హిమ శైలు సుబ్బారావు (కొత్తపల్లి బాబు), జడ్పీటీసీగా విజయం సాధించిన కన్నబాబు కుమార్తె డాక్టర్ టినా కేర్లిన్ మండలంలో విజయం సాధించిన కూటమి పార్టీల ఎంపీటీసీలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. గోకవరం మండల ప్రజలు కూటమికి అందించిన భారీ మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేర్చాలని నూతన ప్రజాప్రతినిధులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు, అడపా భరత్, పిల్లా చంటిబాబు, ఉంగరాల రాము, గాజింగం సత్తిబాబు, పోతాబతులు శ్రీను, పాలూరి బోసు బాబు, ఉంగరాల గణేష్, ఎస్ బాబు, అర్జున్ రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోకవరంలో బాణసంచా షాపుల పర్మిషన్ల దందా?

ఒక్కో షాపు నుంచి ?18,000 వసూలు.. 'పెద్దమనిషి' పాత్రపై సర్వత్రా చర్చ!

గోకవరం , సత్య దీపిక ఉదయం విలేకరి : గోకవరంలో దీపావళి బాణసంచా షాపుల అనుమతుల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఫైర్, పోలీస్ తదితర శాఖల అనుమతుల పేరుతో ఒక్కో షాపు యజమాని నుంచి సుమారు ?18,000 వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం 12 షాపుల నుంచి ?2,20,000 పైచిలుకు రికవరీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

మధ్యవర్తిత్వం వహించిన ఆ 'పెద్దమనిషి' ఎవరు?

సేకరించిన భారీ మొత్తంలో ఏ అధికారిక రుసుము ఎంత? ఎవరికి ఎంత ముట్టింది? అనే కోణంలో విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో గోకవరానికి చెందిన ఒక 'పెద్దమనిషి' కీలక పాత్ర పోషించారనే వార్త స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది. మండలంలో క్రింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ప్రతి చిన్న విషయానికి మధ్యవర్తిత్వం నడుస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గోకవరంతో పాటు గుమ్మళ్లదొడ్డి (1), కొత్తపల్లి (2), తంటికొండ (1), మల్లవరం పరిసర ప్రాంతాల్లో కూడా ఇదే తరహా వ్యాపారం సాగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

శాఖల ప్రతిష్ఠపై ప్రశ్నలు -- అధికారుల స్పందన ఏది?

శాఖాపరంగా జరగాల్సిన అనుమతుల ప్రక్రియలో మధ్యవర్తుల జోక్యం పెరగడంపై ఫైర్, పోలీస్ అధికారుల పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ వసూళ్ల దందాపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నిష్పాక్షిక విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో గిరిజన హైందవ చైతన్యం.

100 మంది గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేసిన దాత పట్నాల నాగేంద్ర



గోకవరం: (9 -11- 26 సత్య దీపికా ఉదయం విలేకరి)గోకవరం గ్రామంలో స్థానిక సూర్య పీఠం ప్రాంగణంలో సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో గిరిజన హైందవ చైతన్యం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ ట్రస్టీ తోట సాయిబాబు గిరిజన భక్తులకు సూర్యోపాసన విధానాన్ని మహిమను మరియు వైదిక జీవన విధానములో మౌలిక సూత్రంలను ప్రబోధించారు. ఈ సందర్భంగా తోట సాయిబాబు మాట్లాడుతూ సామాజిక అసమానతల నిర్మూలన ద్వారా మాత్రమే సనాతన ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందని కావున సామాజిక అసమానతల నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా గిరిజన దళిత హైందవ చైతన్యం నిర్వహిస్తున్నామన్నారు.ఇటువంటి కార్యక్రమాల వలన అన్ని కులాల మధ్యలో చక్కటి సమన్వయము స్నేహము ఏర్పడి దేశం శాంతియుతంగా వర్ధిల్లుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అక్షింతల రాజా,దోసపాటి సుబ్బారావు,కొత్తపల్లి సత్యనారాయణ, కొరిపిల్లి అప్పలస్వామి,పిల్లంగోరు పాపారావు,దేవిశెట్టి చక్రరావు, నందినీడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో నృత్య ప్రదర్శన ఇచ్చిన రావులపాలెం నాట్యాచారిణి కొల్లేపర ఫణిన్మయి.

రావులపాలెం,నవంబర్ 9. (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) దేశసమైక్య,సమగ్రతకు ప్రతీకగా నిలిచే సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలను పురస్కరించుకుని గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో నిర్వహించిన ఏక్తా దివస్ మహోత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ నృత్యకళ కూచిపూడికి అరుదైన గౌరవం దక్కింది.

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి రావులపాలెంకు చెందిన నాట్యాచారిణి కొల్లేపర ఫణిన్మయి విశేష గుర్తింపు పొందారు.దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు పాల్గొన్న ఈ జాతీయస్థాయి సాంస్కృతిక వేడుకల్లో భారతీయ కళా వైభవం, సాంస్కృతిక వైవిధ్యం, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా సంప్రదాయ నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు 5,000 మంది కళాకారులు, 32కు పైగా నృత్య విభాగాలు పాల్గొనడం విశేషం.ఆంధ్రప్రదేశ్ నుంచి 92 మంది కూచిపూడి నృత్య కళాకారులు పాల్గొనేందుకు ముందుకు రాగా, నిర్వహించిన కఠినమైన అడిషన్స్ అనంతరం రాష్ట్రం నుంచి 71 మంది కళాకారులు తుది ప్రదర్శనకు ఎంపికయ్యారు. వీరిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన నాట్యాచారిణి, శ్రీ సాయి నటరాజ కళాపీఠం గురువు కొల్లేపర ఫణిన్మయి చోటు దక్కించుకోవడం విశేషం.

ఈ ప్రతిష్ఠాత్మక నృత్య ప్రదర్శన కోసం కళాకారులకు పది రోజులపాటు ప్రతిరోజూ సుమారు 16 గంటల చొప్పున కఠినమైన నృత్య సాధన నిర్వహించారు.

ఇండస్ట్రీలోకి రాకముందే ముక్కుకు సర్జరీ చేయించుకున్నా..


ఆసక్తికర విషయాలు బయటపెట్టిన జాన్వీ కపూర్!




జీఅశ్వజఅ ఖుజూశీశీతీ । బాలీవుడ్ అందాల తార, దివంగత నటి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తన సినీ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను బయటపెట్టారు. సినిమాల్లోకి రావడానికి ముందు తన తల్లి శ్రీదేవి పెట్టిన కండిషన్లు, ఆమె ఇచ్చిన సలహాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.అంతేకాదు .. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడానికి ముందే తన ముక్కుకు సర్జరీ చేయించుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు. తొలుత తాను సినిమాల్లోకి వస్తానంటే తల్లి శ్రీదేవి పెద్దగా ఆసక్తి చూపించలేదని, అయితే ఆ తర్వాత తన నిర్ణయానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు. ప్రస్తుతం జాన్వీ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. జాన్వీ కపూర్ తన తల్లి శ్రీదేవితో ఉన్న అనుబంధం గురించి ఎప్పటికప్పుడు పలు సందర్భాల్లో మాట్లాడుతూనే ఉంటారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా తన కెరీర్‌కు సంబంధించి తల్లి ఇచ్చిన సలహాలను గుర్తు చేసుకున్నారు. తాను సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నప్పుడు ఆ విషయాన్ని మొదట శ్రీదేవికి చెప్పానని, అయితే ఆమె వెంటనే అంగీకరించలేదని తెలిపారు. సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం అంటే సాధారణ విషయం కాదని, ఈ రంగంలోకి వస్తే జీవితాంతం నటనకే అంకితం కావాల్సి ఉంటుందని తన తల్లి చెప్పినట్లు వెల్లడించారు. ఈ వృత్తిలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని, పూర్తి నిబద్ధతో పనిచేయాల్సి ఉంటుందని శ్రీదేవి తనకు వివరించినట్లు చెప్పారు. మొదట్లో తనపై తల్లికి అంతగా నమ్మకం ఉండేది కాదని కూడా జాన్వీ పేర్కొన్నారు.

సినిమా న్యూస్

అనన్య పాండే న్యూ ఫొటోస్.. అందమంటే ఇది





మొన్న కృతి.. నేడు రకుల్. పండగపూట ఆ బట్టలేంటి .. సిగ్గులేదా

పండగ అంటేనే.. అది సంస్కృతి సాంప్రదాయాలతో ముడిపడి ఉంటుంది. ముఖ్యగా హిందూ పండగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దసరా, దీపావళీ, రాఖీ పౌర్ణిమ, సంక్రాంతి ఈ పండగలను అందరూ చాలా నిష్టతో చేస్తారు. మొన్న కృతి.. నేడు రకుల్.. పండగపూట ఆ బట్టలేంటి .. సిగ్గులేదాపండగ అంటేనే.. అది సంస్కృతి సాంప్రదాయాలతో ముడిపడి ఉంటుంది. ముఖ్యగా హిందూ పండగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దసరా, దీపావళీ, రాఖీ పౌర్ణిమ, సంక్రాంతి ఈ పండగలను అందరూ చాలా నిష్టతో చేస్తారు. ఆ పండగలకు సంబంధించి ఎవరు ఏ చిన్న తప్పు చేసినా వారిని నిర్మొహమాటంగా ఎండగడతారు. ఈమధ్యకాలంలో హిందూ పండగల సమయంలో బాలీవుడ్ నటీమణులు అనుసరిస్తున్న తీరుపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. పండుగ ఏదైనా సరే హిందూ సంప్రదాయ వేడుకల వచ్చేసరికి హీరోయిన్లు కావాలనే గ్లామర్ హద్దులు దాటుతున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివాదాలను ఎదుర్కొన్న విషయం తెల్సిందే. బ్రాండ్ ప్రమోషన్ కోసం దిశా దీపావళీ పండగ రోజు బికినీతో దీపం పట్టుకొని ఫోటోలకు పోజులిచ్చింది. ఆ ఫోటో ఎంతటి రచ్చ రేపిందో అందరికీ తెల్సిందే. ఇక మొన్నటికి మొన్న కృతి.. రక్షా భందన్ యాడ్ లో క్లీవేజ్ షో చేసి వివాదాన్ని కొనితెచ్చుకుంది. ఇక ఈ లిస్ట్ లో చేరింది అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. తాజాగా దీపావళి పండుగ సందర్భంగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపుతున్నాయి. మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన రాణి-పింక్ ప్యానెల్ లెహంగాలో ఆమె ట్రెడిషనల్ లుక్‌లో కనిపించినప్పటికీ.. క్లీవేజ్ షో చేయడంతో పెద్ద ఎత్తున వివాదం మొదలయ్యింది.

పండగ పూట వేసుకొనే బట్టలా ఇవి.. సిగ్గు లేదా..ముస్లిం పండుగ అయిన ఈద్ లేదా ఇతర ఇస్లామిక్ వేడుకల సమయంలో పూర్తిగా నిండుగా, సాంప్రదాయ పద్ధతిలో, ఎంతో గౌరవప్రదమైన దుస్తులలో కనిపించే ఈ నటీమణులు.. హిందూ పండుగలైన దీపావళి, రక్షాబంధన్, హోలీ లేదా నవరాత్రుల వచ్చేసరికి మాత్రం అత్యంత మోడ్రన్, గ్లామర్, ఎక్స్‌పోజింగ్ డ్రెస్సులు ఎందుకు వేసుకుంటారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున నిలదీస్తున్నారు. ఇలా పండుగలను బట్టి దుస్తుల ఎంపికలో వివక్ష చూపడం హిందూ పండుగలను, హిందువులను అవమానించడమే అవుతుంది అంటూ నెటిజన్లు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.

కేవలం ఫ్యాషన్ లేదా ట్రెండ్ పేరుతో హిందూ సాంప్రదాయ పండుగలను సెలబ్రిటీలు కేవలం గ్లామర్ ప్రదర్శన కోసమే వాడుకుంటున్నారని, ఇతర మతాల పండుగలకు ఇచ్చే గౌరవం హిందూ పండుగలకు ఎందుకు ఇవ్వడం లేదని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు నిలదీస్తున్న పోస్టులు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు రకుల్ ప్రీత్ సింగ్ ఇటీవలే భారీ బడ్జెట్ పాన్-ఇండియా చిత్రం రామాయణలో శూర్పణఖ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.

శర్వానంద్ 'భోగి'

మళ్లీ వాయిదా పడనుందా ..

ఇంకా క్లారిటీ ఇవ్వని మేకర్స్!



టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రం 'భోగి' మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో, రా అండ్ రస్టిక్ లుక్‌లో శర్వానంద్‌ను సరికొత్తగా చూపిస్తూ దర్శకుడు సంపత్ నంది ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొన్నప్పటికీ, ప్రమోషన్ల విషయంలో మాత్రం చిత్రబృందం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదు. ఇటీవల సినిమా ట్రైలర్ విడుదలతో పాటు ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా వాయిదా పడటంతో విడుదల తేదీపై అనుమానాలు మొదలయ్యాయి. మరోవైపు సినిమా విడుదలకు కేవలం నాలుగు రోజులే సమయం ఉండటంతో ఈ మూవీ అనుకున్న తేదీకే థియేటర్లలోకి వస్తుందా? లేక మరోసారి వాయిదా పడుతుందా? అన్న చర్చ టాలీవుడ్‌లో జోరుగా సాగుతోంది.శర్వానంద్‌కు టాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ప్రేక్షకులను సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే 'భోగి' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. తెలంగాణ నేపథ్యంలోని ఓ గ్రామీణ కథను యాక్షన్ అంశాలతో మేళవించి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇందులో శర్వానంద్ పాత్ర చాలా రా అండ్ రస్టిక్‌గా ఉండబోతుందని ప్రచారం జరుగుతోంది.



సూపర్ న్యాచురల్ హార్రర్ థ్రిల్లర్ 'డెమోంటే కాలనీ 3' ఆన్ ది వే

తెలుగులో రిలీజై మంచి టాక్ తెచ్చుకున్న తమిళ ఫ్రాంచైజీల్లో ఒకటి 'డెమోంటే కాలనీ ' ఆర్ అజయ్ జ్ఞానముత్తు రచన, దర్శకత్వంలో ఇప్పటికే డెమోంటే కాలనీ 2 కూడా వచ్చిందని తెలిసిందే. ఇప్పుడిక థర్డ్ పార్ట్ టైం వచ్చేసింది. సూపర్ న్యాచురల్ హార్రర్ థ్రిల్లర్‌గా రాబోతున్న డెమోంటే కాలనీ 3విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్.ఈ మూవీలో ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. అరుల్ నిధి లీడ్ రోల్ పోషిస్తున్నాడు. ఈ మూవీ పలు వాయిదాల తర్వాత ఫైనల్‌గా 2027 పొంగళ్ కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది.

థర్డ్ పార్ట్‌లో అర్చనా రవిచంద్రన్ మీనాక్షి గోవింద రాజన్‌తోపాటు ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషించారు. శ్యామ్ సీఎస్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మూవీ ప్రమోషన్స్ త్వరలోనే షురూ కానున్నాయి.2015లో చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద గ్రాండ్ సక్సెస్ అందుకుంది డెమోంటే కాలనీ. మళ్లీ 8 ఏండ్ల తర్వాత వచ్చిన సీక్వెల్ పార్ట్‌లో అరుణ్‌పాండియన్, ముత్తుకుమార్, మీనాక్షి గోవిందరాజన్, అర్చన రవిచంద్రన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

పెళ్ళిళ్ళ వెంకన్న హుండీలకు భక్తుల కానుకల వెల్లువ



అమలాపురం, నవంబర్ 9 (సత్యదీపిక ఉదయం విలేకరి) : అమలాపురం పట్టణంలోని శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానంతో పాటు అనుబంధ ఆలయాల హుండీలను సోమవారం లెక్కించగా మొత్తం రూ.15,57,825 ఆదాయం సమకూ రింది. రెండు నెలల 26 రోజుల అనంతరం సోమవారం ఉదయం 10 గంటలకు హుండీలను తెరిచి లెక్కింపు చేపట్టారు. దేవదాయ ధర్మదాయ శాఖ తనిఖీదారు జె.రామలింగేశ్వరరావు పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి చైర్మన్ కంచిపల్లి సత్యనారాయణ (అబ్బులు), సభ్యుల సమక్షంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. పోలీసు బందోబస్తు మధ్య శ్రీవారి సేవకులు, భక్తుల సమక్షంలో హుండీల లెక్కింపు కొనసాగింది. ఈ లెక్కింపులో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ ద్వారా రూ.13,09,388, శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దేవస్థానం ద్వారా రూ.96,645, శ్రీ వైష్ణవి కనకదుర్గాదేవి దేవస్థానం ద్వారా రూ.1,08,636, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి దేవస్థానం ద్వారా రూ.41,106, అన్నప్రసాద వితరణ కేంద్రం హుండీ ద్వారా రూ.2,050 ఆదాయం లభించింది. వెరసి మొత్తం రూ.15,57,825 నగదు సమకూరగా, భక్తులు సమర్పించిన కానుకల్లో 71 గ్రాముల 550 మిల్లీగ్రాముల బంగారం, 280 గ్రాముల వెండి కూడా లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పివివి. సత్యకుమార్ వెల్లడించారు.

గోడిలంక గ్రామంలో క్షత్రియ కులాధిపత్య ధోరణిపై ఎస్సీ, ఉప కులాలు తిరుగుబాటు !



అమలాపురం, నవంబర్ 9 (సత్యదీపిక ఉదయం విలేకరి) : గోడిలంక గ్రామ పంచాయతీ పరిధిలో షెడ్యూల్ కులాల రాజ్యాంగబద్ధ హక్కులను నిర్వీర్యం చేస్తూ, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా క్షత్రియ ఆధిపత్య వర్గంలోని కొందరు వ్యక్తులు అవలంబిస్తున్న కులాహంకార ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ మాల, మాదిగ ఎస్సీ కులాల ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మీడియా సమావేశం నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు శెట్టిబత్తుల తులసి దుర్గారావు మాట్లాడుతూ...నేడు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎస్సీ, బీసీ రిజర్వేషన్ల షెడ్యూల్‌ను విడుదల చేసిందన్నారు. అయితే, గ్రామంలో అనాదిగా కొనసాగుతున్న అగ్రకుల పెత్తందారీ విధానంలో భాగంగా, ఎస్సీ, బీసీ, మైనారిటీలకు దక్కాల్సిన రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లను ఎస్సి కులంలో ఎవరు సర్పంచ్ అభ్యర్థిని నియమించాలో ఎవరు పోటీ చేయాలనే నిర్ణయాలను క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు తమ చేతుల్లోకి తీసుకున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ బద్ధంగా ఎస్సి కుల సర్పంచ్ అభ్యర్థి రిజర్వేషన్ విదుదలైనప్పటిని ఎన్నికలు లేదా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాకముందే, ఎస్సీ కులాల ప్రజలకు కనీసం సమా చారం కూడా ఇవ్వకుండా, వారికీ తెలియకుండ తమ అడుగులకు మడుగులొత్తే ఒక దమ్మీ వ్యక్తిని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, వార్డు సభ్యుల ఎన్నిక జరగకుండానే ఉపసర్పంచ్ అభ్యర్థిని కూడా ఏకపక్షంగా నిర్ణయించి ప్రకటించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "మాకు పంచాయతీ ఎన్నికలతో అవసరం లేదు, మేమే రాజ్యాంగం... మా మాటే శాసనం" అనే రీతిలో క్షత్రియ సామాజిక వర్గం అవలంబిస్తున్న కులాధిపత్య, కులాహంకార ధోరణిని ఎస్సీ, మాల, మాదిగ ఉపకులాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించారు.రాజ్యాంగ విధానాలను నిర్వీర్యం చేస్తున్న తిరును షెడ్యూల్ కులాల ప్రజలు వ్యతిరేకించారు. ఈ ఎన్నికల నిర్వహణలో తాము పూర్తిస్థాయిలో పాల్గొం టామని, కులాహంకారానికి వ్యతిరేకంగా తమ తిరుగుబాటును నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మా హక్కులను మేమే కాపాడుకుం టామని, రాబోయే ఎన్నికల్లో ఎస్సీ, బీసీల ఐక్యతతో వీటికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గోడిలంక గ్రామ పంచాయతీలో విధులను, నిధులను, అధికారులను నిర్దేశించేది ప్రజలేనని తేల్చిచెప్పారు. షెడ్యూల్ కులాల హక్కులను నిర్వీర్యం చేసే క్షత్రియ కులాహంకార వ్యక్తులు రాబోయే రోజుల్లో మాల మాదిగ కులాలు ఈ గ్రామ పంచాయతీలో అధికారం చెప్పడతారనే విషయాన్ని కులాహంకారులు తమ గోడల మీద రాసుకో వాలని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో పంచాయతీ పరిధిలో వివిధ రూపాల్లో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూముల బాగోతాలను బహిర్గతం చేస్తామని, ప్రజల అభివృద్ధి కొరకు వాటిని ఉపయోగించేలా పోరాటం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా, తప్పుడు లెక్కలతో దోచు కుంటున్న ప్రజాధనం లెక్క తేలుస్తామని షెడ్యూల్ కులాల ప్రజలు ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ దళిత సంఘల మద్దతుతో కులాధిపత్య ధోరణి పై తిరుగుబాటు కొనసాగి స్తామన్నారు ఈ యొక్క కులాధిపత్య ధోరణిని కండించినవారులో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కారెం వెంకటేశ్వరరావు విసికే పార్టీ రాష్ట్ర నాయకులు బొంతు రమణ జిల్లా నాయకులు దేవిడ్, బిఎస్పీ . నాయకులు వాకపల్లి హరీష్ సాపే రమేష్ మరియు గ్రామ పెద్దలు కుంచె చంద్రరావు. శెట్టిబత్తుల బాలకృష్ణ మూర్తి.బొమ్మి శ్రీనివాసరావు సవరపు బాపూజీ. పోతుల శ్రీను బళ్ళ నాగరాజు. గోసంగి నరేష్ రొక్కుల నవీన్, సవరపు చిరంజీవి. దిగుమార్తు వెంకటేస్వరరావు. మరియు యూవత పోతుల సతీష్, కొనుకు నాగరాజు ఇంజె సుబ్రహ్మణ్యం.యలంగి నరేష్ శెట్టిబత్తుల ప్రసాద్ సేవల కేశవరావు. పిల్లి చిట్టిబాబు,జల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.





రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

వింధ్య గర్వాపహరణం :

వింధ్య పర్వతం తాను అన్ని పర్వతాల కంటే ఉన్నతంగా యుండాలని ఆకాశంతో సమానంగా ఎత్తుకు పెరగడం ప్రారంభించింది. అప్పుడు సూర్యుని గమనం కూడా ఆగిపోయింది. ఆ సంగతి తెలిసిన అగస్త్యుడు ఆ దారిన వెళుతూ వింధ్యపర్వతం దగ్గరకు వచ్చాడు. వింధ్య పర్వతం అగస్త్యునకు వంగి నమస్కరించింది. "నేను తిరిగి వచ్చేవరకు నీవిలాగే వంగియుండు" అని అగస్త్యుడు వింధ్యను ఆజ్ఞాపించి వెళ్ళాడు. ఎప్పటికీ ఆయన తిరిగి రాలేదు. వింధ్య ఎప్పటికీ అలాగే యుండి పోయినది. "వింధ్య" కాదు విద్య అని దానిని పలకాలి. వ్రాయాలి. "విద్యతే ఇతి విద్యా" అనగా తెలియ దగినది. అనగా తార్కిక హేతువాదజ్ఞానం అన్నమాట. ఈ హేతువాద తర్కజ్ఞానం, పరమాత్మ గూర్చి చెప్పే వాదనలన్నిటిని ఖండింపగల సమర్థత గలది. నాకే అంతా తెలుసుననే అహం. నేను అందరికంటే గొప్ప జ్ఞానిని, నా కంటే గొప్పవారు ఇక ఉండరు, ఉండకూడదు అనే అహం గర్వం (విద్య పర్వతం వలె) ఈ హేతు వాదాన్ని, శాస్త్రజ్ఞానాన్ని ఒక్క అనుభవ జ్ఞానం మాత్రమే మించి గొప్పగా నిలవగలదు. అనుభవజ్ఞానం అనగా నిశ్చలస్థితిలోని పరమాత్మ యొక్క సాక్షాత్కార అనుభవం. సత్యదర్శనం. "చూపించ చూపరానిది నీకు చూపిస్తిని గదా ! ఇక ఏ ప్రొద్దూ దీన్ని మరువకు. నా కూన, నా కన్నా ...; అవాఙ్మానస గోచరమైన దాన్ని ఏ విధంగా చూపించాడు. గురువు, శిష్యునకు అనగా గురుసంజ్ఞ, గురుగుర్తుచే సద్గురువుల కృపచే అచల నిజగురువులు కృపతో సాధించవలసినదే. ఆయనకు దయగల్గితే ఎరుక అరనిముషంలో నిన్ను వదలి పారిపోవు. ఈ వాక్యాల నిజసారాంశం, అనుభవం, గురుసేవలో, నిజగురుమంత్రాగ్నిచే, నిజ గురుకృపచే ఆ నిష్ట గల్గిన గురుశిష్యుల మధ్య నున్న గురగోప్యం రహస్యం. అలాంటి నిశ్చలస్థితిలో పరమాత్మ సాక్షాత్కార అనుభవం కల్గిన వారిని ఏ హేతువాదులు, ఏ మతాలు వారూ ఏమీ చేయలేరు. వింధ్య అన్ని పర్వతాలను మించి ఎదగాలని పెరిగిపోతున్నది. సూర్యగతిని కూడా నిరోధించింది. అనగా అన్ని శాస్త్రాలను కాదని తర్కశాస్త్రం లోకంలో నాస్తిక తత్వాన్ని ప్రచారం చేయడానికి పూనుకొని, పెరిగిపోతున్నదని అది నిత్యమైన సత్యమైన పరబ్రహ్మతత్వాన్ని మరుగు పరుస్తూ యుందని అంతరార్థం. అగస్త్యుడు వచ్చేటప్పటికి వింధ్య వంగి నమస్కరించింది. అనగా బ్రహ్మ సాక్షాత్కార నిశ్చల తత్వానుభవాన్ని చెప్పే అచలతత్వం వచ్చి దాని ఎదుట నిలబడేటప్పటికి తార్కిక బుద్ధి వంగి నమస్కరించింది. అనగా పరిపూర్ణతత్వం అనుభవాన్ని తెచ్చే అచల సాంప్రదాయక నిజ సద్గురువుల వద్ద ఏ రకమైన మత సాంప్రదాయాలు గాని, శాస్త్రాలు గాని, నిలువవు అనేది ఈ కథలో సారాంశం. సాధకునకు ఆత్మసాక్షాత్కారం వేదవిశ్వాసంతో, కర్మ, భక్తి, జ్ఞాన, యోగ మార్గాల ద్వారా సాధించి సాధన చతుష్టయ సంపత్తి గల్గినపుడే జరుగు తుందని, ఆ స్థితి అహం బ్రహ్మోస్మితి అని అపుడు మాత్రమే పూర్ణవిద్యకు అర్హుడని. పూర్ణవిద్య ముందు ఇక ఏ విద్యలు, సాధనలు సాటిరావని ఇక్కడ అంతరార్థం. అగస్త్యాశ్రమం అనగా నిశ్చలతత్వంతో గలిగే బ్రహ్మానుభవాన్ని, ప్రకృతి పురుషుల ఐక్యాను సంధానం వల్ల కల్గి అనుభవాన్ని, వినీత జనులు అనగా సాధనలతో గురుసేవలో పండినవారు మాత్రమే సాధించగలరు. ఈ నిశ్చల తత్వాన్ని అసత్యవాదులు, క్రూరులు, కామవ్యాపారలోలురు, మునివేషధారులు, అసత్యాలు పలికే వారు, అజ్ఞానులు, వాచార్థులు, మోసంతో సంచరించే కపటనాటక దారులు, శాస్త్రాల పట్ల వ్యామోహం కల్గించేవారు, గురునింద చేయువారు. గురుసేవ చేయనివారు, అచలసభలో నిద్రపోయే వారు, అచలసాంప్రదాయులమని చెప్తూ పొట్టకూడు గడుపుకునేవారు, శిష్యులను భ్రష్టు పట్టిస్తూ తాము భ్రష్టులయ్యే గురువులు, మతస్తులు, సత్యాన్ని సత్యంగా బోధించి, దర్శింప చేయలేనివారు, పరిపూర్ణ సూచన చేసి ఎరుకను ఎగురజిమ్మని గురువులు, సద్గురు దర్శనం లభించక బాధ, బోధ గురువులను పోషించే శిష్యులు, ధర్మాన్ని ధర్మంగా ఆచరించలేని సాధకులు మొదలైన అనేక మంది ఎవరూ కూడా ఈ నిశ్చల తత్వంతో గలిగే బ్రహ్మానుభవాన్ని పొందలేరు. సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం నిర్మోహత్వే నిశ్చలతత్వం నిశ్చలతత్వే జీవన్ముక్తి అని శ్రీ శంకరులు భజగోవిందం శ్లోకాల్లో చెప్పారు. ఇదంతా చదివాక అచల సాంప్రదాయక గురుపూజలు, వేదాంత వైజ్ఞానిక సభలు, సభల్లో తినడం, పండుకోవడం, గురువులు శిష్యులకు మార్గం సూచించకపోవడం కాళ్ళు చాపి గురువుల ఎదురుగా సభల్లో పడుకున్నా, గురువులను గౌరవించకపోయినా గురువులు చూసీ చూడనట్లు వదిలేయడం చూస్తుంటే ఎన్ని జన్మలైనా అచలులు పూర్ణవిద్యకు అర్హులు అవుతారా? అనేది నా ప్రశ్న, నా అనుమానం. సీతారామలక్ష్మణులు అగస్త్యాశ్ర మం చేరుకుంటారు. ముని రాముని చూసి రామా ! చాలా కాలం క్రితం రావలసినవాడవు ఇప్పు డైనా నా అదృష్టం వల్ల నన్ను చూడటాన్ని వచ్చావు అని అంటాడు. అనగా సాధకుని తరింప చేయడానికి పరమాత్మ ఎప్పుడూ ఎదురు చూస్తుంటాడని అర్థం. అగస్త్య ఆశ్రమం అనగా అర్థం నిశ్చలతత్వంతో గలిగే బ్రహ్మ సాక్షాత్కారానుభవం అని ముందే చెప్పుకున్నాం. అట్టి అగస్త్య ఆశ్రమాన్ని రాముడు అంతా కలియ తిరిగి చూస్తాడు. అక్కడ రాముడు, బ్రహ్మస్థానం, విష్ణుస్థానం, మహేంద్రస్థానం, భాస్కరస్థానం, సోమస్థానం, భగస్థానం, కుబేరస్థానం, ధాతృవిధాతృలస్థానం, వాయుస్థానం, నారాయణస్థానం, అనంతస్థానం, గాయత్రీస్థానం, వసుస్థానం, పాశహస్తస్థానం, కార్తికేయ స్థానం, ధర్మస్థానం చూస్తాడు. ఈ స్థానాలను చూస్తుండగనే అగస్త్యుడు కూడా అక్కడకు వస్తూ యుండటం రాముడు చూసి, లక్ష్మణునకు అగస్త్యున్ని చూపించి ఈయన ఇక్కడ నుండి నిష్క్రమించకుండానే అతనిని ఉదారంగా నేనే వెళ్ళి చేరుకుంటాను. అని చెప్పి సర్వ తపస్సులకు నిధానమై సూర్యవర్చస్సు కల ఆ అగస్త్య మహాముని యొక్క పాదాలను సీతా లక్ష్మణులతో కూడా కలిసి వెళ్ళి గట్టిగా పట్టుకొంటాడు. అనగా అంతరార్థం. పరమాత్మ సకల దైవస్వరూపుడని సాధకుడు గుర్తించి తనలోని జీవాత్మ, ప్రకృతిమాయలకు ఆ పరమాత్మ తత్వం తెలిపి ఆ పరమాత్మ జ్ఞానతత్వం కంటే అన్యమైనది ఏదీ శరణ్యం కాదని పూర్తిగా విశ్వసించి శ్రద్ధాభక్తులతో విడువకుండా , నిశ్చలతత్వంతో కలిగే బ్రహ్మసాక్షాత్కార అనుభవాన్ని పొందుతున్నాడని, దాన్ని గట్టిగా పట్టుకు న్నాడని అర్థం. (ఇంకా ఉంది)

కొత్తపేట సర్పంచ్ కుర్చీ ఎవరికి? శెట్టిబలిజ సామాజిక వర్గానికి కేటాయించే యోచనలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

- కమ్ముజు వెంకటేశ్వరరావు, ఎల్లమెల్లి జగన్మోహన్, దేవపాటి వేంకటేశ్వరావు పేర్లగురించే ప్రధానంగా చర్చ జరుగుతోంది

- మరో వైపు కొత్త వారికి కూడా అవకాశం వచ్చే అవకాశాలు వినిపిస్తున్నాయి

కొత్తపేట, నవంబర్ 9 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో త్రిబుల్ ఇంజిన్ అభ్యర్థిత్వాన్ని ఎంపికల పరంపర స్థానికంగా రాజకీయ చర్చ వేడి సెగలు రగులుతున్నాయి. చాలా ఆసక్తికరంగా మారుతుంది కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం బీసీ జనరల్‌కు రిజర్వ్ కావడంతో త్రిబుల్ ఇంజన్ తరపున అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారనే ఉత్కంఠ ఇప్పుడిప్పుడే నెలకొంటుంది. ఈ నేపథ్యంలో బీసీ సామాజిక వర్గాల్లో జనాభా పరంగా బలమైన శెట్టిబలిజ సామాజిక వర్గానికి సర్పంచ్ అభ్యర్థిత్వం కేటాయించాలనే ఆలోచనలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఈ విషయంపై కింది స్థాయి నాయకులతో కూడా చర్చించి, శెట్టిబలిజ సామాజిక వర్గానికి అవకాశం కల్పించే దిశగా నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, శెట్టిబలిజ సామాజిక వర్గం నుంచి కూటమి అభ్యర్థిగా ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశంపై ఇప్పటికే పలువురు తమకు తోచిన పేర్లను ప్రచారంలోకి తీసుకొస్తున్నారు. ముఖ్యంగా కమ్ముజు వెంకటేశ్వరరావు, ఎల్లమెల్లి జగన్మోహన్, దేవపాటి వెంకటేశ్వర రావు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి.వీరిముగ్గురిలో ఒకరికి అవకాశం దక్కవచ్చనే ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. ఈ ఈముగ్గురితో పాటు మరో సామాజిక వర్గం నుంచి కొత్త అభ్యర్థి పేరును కూడా పరిశీలిస్తున్నారనే చర్చజరుగుతుందని విశ్వసనీయవర్గాలద్వారా వినిపిస్తుంది. సమీకరణాలలో చివరి క్షణంలో ఏమైనా అభ్యర్థి ఎంపికలో అనూహ్య మార్పులు చోటుచేసుకునే అవకా శాలపైనా రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొత్తానికి కొత్తపేట సర్పంచ్ అభ్యర్థి ఎంపిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కీలకంగా మారింది. ప్రచారంలో వినిపిస్తున్న పేర్లలో ఎవరికి కూటమి పెద్దలు పచ్చజెండా ఊపుతారు? లేక తెరపైకి మరో కొత్త పేరు వస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే! కొత్తపేట సర్పంచ్ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఏది ఏమైనా అధికారిక ప్రకటన వచ్చే వరకు ఈ రాజకీయ చర్చలకు తెరపడే అవకాసాలున్నాయి ఏమో చూద్దాం మరి ఆ అదృష్టం ఎవరిని వరిస్తోంది. అనుకున్న వారికి చేదు జ్ఞాపకమా అనుకోనివారికి తీపి జ్ఞాపకమో. వేచి చూడాల్సిందే మరి.

అమలాపురంలో బీజేపీ నేత యాళ్ల దొరబాబు జన్మదిన వేడుకలు



అమలాపురం, నవంబర్ 9 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : బిజెపి సీనియర్ నాయకులు, బీజేపీ గుంటూరు జిల్లా ఇన్‌చార్జి యాళ్ల దొరబాబు జన్మదిన వేడుకలను అమలాపురం పట్టణ బీజేపీ అధ్యక్షుడు అయ్యల భాస్కరరావు ఆధ్వర్యంలో సోమవారం కూటమి నేతలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, 28వ వార్డు కౌన్సిలర్ మోకా వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాళ్ల దొరబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో అడపా శ్రీనివాసరావు, అల్లవరం మండల అధ్యక్షుడు కట్టా నారాయణమూర్తి, ప్రధాన కార్య దర్శి అంగాని ధనుంజయ వర్మతో పాటు పలువురు నాయకులు, దొరబాబు అభిమానులు పాల్గొన్నారు.

పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చంద్రబాబు ప్రభుత్వం... పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



బుట్టాయిగూడెం నవంబర్ 9 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – పోలవరం నియోజకవర్గంలోని బుట్టాయిగూడెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో 90 మంది ఎంపీటీసీ అభ్యర్థులు, 7 మంది జడ్పీటీసీ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని, అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ 28 మంది ఎంపీటీసీ అభ్యర్థులు, ముగ్గురు జడ్పీటీసీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని తెలిపారు. మిగిలిన అభ్యర్థులు సైతం అధికార పార్టీ ప్రలోభాలు, బెదిరింపులు, ఒత్తిళ్లను తట్టుకుని ధైర్యంగా పోరాడారని అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి, చెమటోడ్చి పార్టీ కోసం పనిచేశారని, అధికార పార్టీ పోలీసు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయాలని ప్రయత్నించినప్పటికీ వెనుకడుగు వేయకుండా పోరాటం కొనసాగించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాననీ అన్నారు. పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్తకు సెల్యూట్ చేస్తున్నానని బాలరాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు ఎక్కడా నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుతంగా జరగలేదని ఆయన విమర్శించారు. పోలీసు వ్యవస్థను తమ చేతుల్లో పెట్టుకుని చంద్రబాబు నాయుడు ఎన్నికలు నిర్వహించారని, రాష్ట్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకుండా అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసిందని ఆరోపించారు. ఎన్నికల సంఘం ఉన్నా లేనట్టేనని, దానిని చంద్రబాబు నాయుడు చేతిలో కీలుబొమ్మగా మార్చుకున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం తన బాధ్యతను పూర్తిగా విస్మరించిందని అన్నారు. ముఖ్యంగా టి.నర్సాపురం మండలంలోని ఎంపీటీసీ-2 సెగ్మెంట్లలో జరిగిన పరిణామాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారాయని బాలరాజు ఆరోపించారు. వైఎస్సార్సీపీ అభ్యర్థి ఉమ్మడి తేజ 29 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినప్పటికీ, ఫలితాన్ని తారుమారు చేసేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నించారని అన్నారు. టీడీపీ అభ్యర్థి శీలం వెంకటేశ్వరరావుకు అనుకూలంగా ఫలితాన్ని మార్చేందుకు ఎమ్మెల్యేను తీసుకొచ్చి అధికారులపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. సుమారు 40 మంది పోలీసులను, ఇద్దరు సీఐలను ఉపయోగించి తమ అభ్యర్థి తేజాను బలవంతంగా లాగి పడేసి, అక్కడి నుంచి తొలగించి, అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తారుమారులు చేసి టీడీపీ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలుపొందామని చెప్పుకుంటున్న టీడీపీ నాయకులు అసలు ఏ ప్రాతిపదికన సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. నిజంగా ప్రజల ఓట్లతో, నీతి నిజాయితీలతో గెలిచామని నిరూపించుకునే ధైర్యం ఉందా అని నిలదీశారు. చంద్రబాబు నాయుడుకు ప్రజల తీర్పుపై, ప్రజాస్వామ్యంపై ఏమాత్రం నమ్మకం లేదని, కుట్రలు, కుతంత్రాలు, అధికార దుర్వినియోగంతోనే రాజకీయాలు చేయడం ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించని చంద్రబాబు, ఇప్పుడు ఎన్నికలు నిర్వహించిన తీరును దేశమంతా గమనిస్తోందని అన్నారు. నామినేషన్ల దశ నుంచే అనేక ప్రాంతాల్లో అభ్యర్థులను అడ్డుకోవడం, బెదిరించడం, దాడులకు పాల్పడడం, నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. చివరకు ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల ఫలితాలను కూడా ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు ఎక్కడ నిష్పక్షపాతంగా జరిగాయని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ఒంటరిగా రాజకీయ విజయాన్ని సాధించలేదని, ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం, అధికారాన్ని అడ్డుపెట్టు కోవడం అనేక రాజకీయ ఎత్తుగడలు వేయడం ద్వారా మాత్రమే ముందుకు సాగుతున్నారని విమర్శించారు. 2024 ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలపై కూడా దేశవ్యాప్తంగా అనేక చర్చలు జరిగాయని, ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం తగ్గే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఎన్నికలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ప్రజల ఓటు హక్కుకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థలే ఒత్తిళ్లకు తలొగ్గితే ప్రజాస్వామ్యానికి అర్థం ఏముంటుందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ విశ్లేషకులు సైతం ఎన్నికల నిర్వహణ తీరుపై విస్తృతంగా చర్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రజల తీర్పును మార్చేయాలని చూస్తే ప్రజాస్వామ్యంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడకుండా ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తారని స్పష్టం చేశారు. ప్రజల ఓటుతో గెలవలేక అధికారాన్ని, పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని గెలుపు సాధించామనుకోవడం ప్రజాస్వామ్య విజయం కాదనీ ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెల్లం బాలరాజు స్పష్టం చేశారు.



జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

హైదరాబాదు,సత్యదీపిక ఉదయం :

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం పోలేపల్లిలోని రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో రైతన్నతో ఆత్మీయ సభకు పాదయాత్రగా బయలుదేరే ముందు ముఖ్యమంత్రి పోలేపల్లి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.







చందాలతో కట్టిన మరుగుదొడ్లు ...నిరుపయోగం

- ✡ ప్రజల సహకారంతో కట్టినా.. నిర్వహణపై పట్టింపేది?
- ✡ శుభ్రం చేసేవారికి జీతాలు ఇచ్చే దిక్కులేక దుస్థితి.. మహిళలు, వృద్ధులు, వికలాంగుల అవస్థలు
- ✡ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన నిర్లక్ష్యపు నీడలు
- ✡ అత్యవసరమైతే అంతే సంగతులు
- ✡ ఉపయోగంలోకి తీసుకొని రావాలని అధికారులను కోరుతున్న ప్రజలు

వివరాలు 7లో



కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- రూ. 9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు - కొత్వాల్ గూడ నుంచి నాచారం వరకు రూ. 5,060 కోట్లతో రేడియల్ రోడ్డు -2 నిర్మాణం. - ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ. 1,410 కోట్లతో 223 కొత్త బీటీ రహదారులు, అసంపూర్తి రహదారుల పనులు. - రూ. 2,100 కోట్లతో మక్తల్ -- నారాయణపేట్ -- కొడంగల్ లిఫ్ట్ (వీచీఖూXూ) రెండో దశ పనుల ప్రారంభం - విద్యా రంగంలో రూ. 118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు - రూ. 123 కోట్లతో కొడంగల్‌లో వ్యవసాయ కళాశాల నిర్మాణం- రూ. 41.83 కోట్లతో కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్లు,- రూ. 20 కోట్లతో మద్దూరులో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (చీూజ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్. - రూ. 20 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయం. - రూ. 59.30 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు.- తిమ్మారెడ్డిపల్లిలో రూ. 4.45 కోట్లతో గురులోక మసంద్ ప్రభు మందిరం అభివృద్ధి - కొడంగల్‌లో రూ. 5.10 కోట్లతో నిరంజన్ మఠం అభివృద్ధి పనులు.- హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ. 10 కోట్లతో పర్యాటక హోటల్ నిర్మాణం - రూ. 81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం.

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

7లో

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం

చేయరాదు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణి లాగిన్‌లో నమోదైన ప్రతి దరఖాస్తుకు నిబంధనల ప్రకారం సముచిత సమాధానం అందించాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేకంగా గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అటల్ పెన్షన్ యోజన అమలులో నిర్మల్ జిల్లాకు ఎక్సలెన్స్ అవార్డు

అటల్ పెన్షన్ యోజన(APY) అమలులో 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిర్మల్ జిల్లా 95 శాతం నమోదు లక్ష్యాన్ని సాధించి ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది. జిల్లాలో మొత్తం



56,145 మంది ఈ పథకంలో చేరగా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు విశేష కృషి చేశారు.ఈ నెల 6న హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పీఎఫ్ఆర్డీఏ సీజీఎం ఆశుతోష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్ అవార్డును అందుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ అవార్డును జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్‌డీఎం రాంగోపాల్‌ను అభినందించారు. జిల్లాకు ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన బ్యాంకు అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో

వ్యవహరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి , సత్యదీపిక ఉదయం :

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా





అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన దొమ్మటి సువర్ణ, దొమ్మటి అర్జున్ లు తాము 2015లో భూమి క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డి.డి. తీశామని, ఇట్టి మొత్తాన్ని 2022లో ప్రభుత్వం అమలు చేసిన జి.ఓ.59 కు బదలాయించి తమ భూమిని క్రమబద్ధీకరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం సంపత్ జాతీయ రహదారి 63 విస్తరణలో తన భూమి, గదులు పోతున్నాయని, పరిహారంతో పాటు భూమిని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తాటిపర్తి రమాదేవి గ్రామంలోని ఇండ్లను క్షేత్రస్థాయిలో విచారించి ఇంటి పన్ను నిబంధనల ప్రకారం విధించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జనసేన పార్టీ ప్రతినిధులు ఆవుల సాగర్ జిల్లాలోని మందమర్రి - లంబడితండా మార్గంలో గల పెద్దవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గుడెల్లి యశోద తమ తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూములకు ఉమ్మడి వారసులుగా ఉన్నామని, తమకు తెలియకుండా ఉమ్మడి భూముల క్రయవిక్రయాలు జరుపకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మంత్రి సురేఖ ప్రభుత్వం ఉత్తర్వులు 59 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ కొరకు చేసుకున్న దరఖాస్తును పరిశీలించి క్రమబద్ధీకరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కార చర్యలు వేగవంతం చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఫిర్యాదులపై

సత్వర స్పందన

- గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన సీపీ

గోదావరిఖని,సత్యదీపిక ఉదయం :

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, చట్టపరిధిలో సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.గ్రీవెన్స్ డే సందర్భంగా పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను సీపీ స్వయంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడారు.ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి,అర్హులైన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరం స్పందించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం, విశ్వాసం పెంపొందించేలా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆపదలో పేదలకు అండగా

ముఖ్యమంత్రి సహాయ నిధి

- 130 మంది లబ్ధిదారులకు రూ.50.53 లక్షల విలువైన చెక్కుల పంపిణీ.. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల, సత్యదీపిక ఉదయం :

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్ ప్రాంతాలకు చెందిన 130 మంది లబ్ధిదారులకు రూ.50,53,700 విలువైన ముఖ్యమంత్రి



సహాయ నిధి చెక్కులను ఆయన, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల నత్యనారాయణ, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో రెండోసారి అర్జీ ఇచ్చినా స్పందించని అధికారులు

- 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేయాలని - ఎంపీడీవోకు ఎంసీపీఐయూ నాయకుల వినతి.- నెలలు గడుస్తున్నా పరిష్కారం కాని సమస్య.. బస్తీ ప్రజలకు న్యాయం చేయాలి.

- ఎంసిపిఐయు పార్టీ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్.

బెల్లంపల్లి,నవంబర్ 09, సత్య దీపిక ఉదయం:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పిస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంసీపీఐయూ పార్టీ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేయాలని



కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్‌కు పార్టీ నాయకులు రెండోసారి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ గత ఆగస్టు 24, 2026న ఇదే సమస్యపై ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. డి ఎం ఎన్ సి ఎల్ 24082600139 నంబర్‌తో దరఖాస్తు నమోదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేపట్టలేదని ఆరోపించారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సరైన స్పందన రావడం లేదన్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు ఆశించిన న్యాయం జరగడం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజల చెంతకు పాలన అందిస్తామని చెబుతున్నప్పటికీ, ప్రజలు ఇచ్చిన అర్జీలకే స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని, 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ సౌకర్యం లేని ప్రాంతాలను గుర్తించి వెంటనే పైపులైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజావాణి దరఖాస్తును నిర్లక్ష్యం చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే 28వ వార్డు ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ బెల్లంపల్లి మండల కార్యదర్శి తొగరి రాహుల్ పాల్గొన్నారు.

శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవస్థానంలో లడ్డూ ప్రసాదాల విక్రయానికి బహిరంగ వేలం

నవంబర్ 11న వేలం నిర్వహణ. - ఆసక్తి గల వారు పాల్గొనాలని ఆలయ అధికారులు పిలుపు.

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 09, సత్య దీపిక ఉదయం:

మంచిర్యాల జిల్లా శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో లడ్డూ ప్రసాదాల విక్రయ హక్కుల కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. లడ్డూ ప్రసాదాల విక్రయ హక్కుల కాలపరిమితి 2026 నవంబర్ 15 నుంచి 2027 మార్చి 31 వరకు ఉంటుందని వెల్లడించారు. వేలంలో పాల్గొనే ఆసక్తి గల వ్యక్తులు రూ.5,000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.వేలంలో పాల్గొనే వారు ఆలయ నిబంధనలు, షరతులను తప్పనిసరిగా పాటించాలని అధికారులు తెలిపారు. నిర్ణీత ధరకు అనుగుణంగా ప్రసాదాల విక్రయాలు చేపట్టడంతో పాటు ఆలయ ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9618307962, 9866583163 నంబర్లలో సంప్రదించాలని ఆలయ అధికారులు కోరారు. ఆసక్తి గల వ్యాపారులు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మందమర్రి ఏరియాలో మూడు రోజుల పాటు సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు

- నవంబర్ 11 నుంచి 13 వరకు నిర్వహణ..

- అన్ని ఏరియాల నుంచి క్రీడాకారుల పాల్గొనడం.

మందమర్రి, నవంబర్ 09, సత్య దీపిక ఉదయం:

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి సంబంధించి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలను మందమర్రి ఏరియాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో నవంబర్ 11, 12, 13 తేదీలలో మూడు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. రామకృష్ణాపూర్ లోని ఠాగూర్ స్టేడియం, మందమర్రిలోని సింగరేణి హైస్కూల్ క్రీడా మైదానాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. సింగరేణి సంస్థకు చెందిన అన్ని ఏరియాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొననున్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డీజీఎం (పర్సనల్) సురేందర్ తెలిపారు. క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- రూ. 9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు - కొత్వాల్ గూడ నుంచి నాచారం వరకు రూ. 5,060 కోట్లతో రేడియల్ రోడ్డు -2 నిర్మాణం - ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ. 1,410 కోట్లతో 223 కొత్త బీటీ రహదారులు, అసంపూర్తి రహదారుల పనులు - రూ. 2,100 కోట్లతో మక్తల్ -- నారాయణపేట్ -- కొడంగల్ లిఫ్ట్ (వీచీఖూXూ) రెండో దశ పనుల ప్రారంభం - విద్యా రంగంలో రూ. 118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు - రూ. 123 కోట్లతో కొడంగల్‌లో వ్యవసాయ కళాశాల నిర్మాణం - రూ. 41.83 కోట్లతో కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్లు - రూ. 20 కోట్లతో మద్దూరులో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (చీూజ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ - రూ. 20 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయం - రూ. 59.30 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు - తిమ్మారెడ్డిపల్లిలో రూ. 4.45 కోట్లతో గురులోక మసంద్ ప్రభు మందిరం అభివృద్ధి - కొడంగల్‌లో రూ. 5.10 కోట్లతో నిరంజన్ మఠం అభివృద్ధి పనులు - హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ. 10 కోట్లతో పర్యాటక హోటల్ నిర్మాణం - రూ. 81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాదు,సత్యదీపిక ఉదయం :

కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా, రహదారులు, సాగునీరు, విద్య, వ్యవసాయం, రవాణా, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు పెద్దపీట వేస్తూ కొడంగల్ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం,మౌలిక వసతుల విస్తరణతో పాటు విద్య, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో అవకాశాలను పెంపొందించేలా చేపట్టిన ఈ ప్రాజెక్టులు నియోజకవర్గ భవిష్యత్ అభివృద్ధికి కీలకంగా నిలవనున్నాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకుని రైతులతో కలిసి పాదయాత్రగా సభకు చేరుకున్నారు.ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తన పర్యటన మూడో రోజున రూ. 9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.గత ప్రభుత్వంలో చేసిన అప్పులను ఒకవైపు చెల్లిస్తూనే సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్



అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గడిచిన 70 ఏళ్ల కాలంలో తీవ్ర అన్యాయానికి గురైన పాలమూరు జిల్లాకు, అవకాశం వచ్చినప్పుడు ఎందుకు అభివృద్ధి చేసుకోవద్దని సూటిగా ప్రశ్నించారు. కరువు కాటకాలు, వలసలతో మగ్గిపోయిన పాలమూరు జిల్లాను కచ్చితంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. 2028 డిసెంబర్ నాటికి కృష్ణానది జలాలతో కొడంగల్ భూములను తడిపి పచ్చని పంటలు పండించేలా చేయడం తన బాధ్యతగా చెప్పారు. అందుకు పోలేపల్లి ఎల్లమ్మ అమ్మవారి మీద ఆన అంటూ మాటిచ్చారు.ఎల్‌నినో ప్రభావం, పరిస్థితుల నేపథ్యంలో వచ్చే సంక్రాంతి పండుగ తర్వాత "ప్రజాబలం" కార్యక్రమం చేపట్టి రాష్ట్రం నలుమూలల పర్యటిస్తానని తెలిపారు.వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని లగచర్ల ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసిన రైతన్నతో ఆత్మీయ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. పాలమూరు ఏనాడూ అభివృద్ధికి నోచుకోలేదని జిల్లాలో నెలకొన్న పరిస్థితులను వివరించారు. ఎంతో మంది నాయకులు వచ్చినా ఈ ప్రాంతంలో వలసలు ఆగలేదని, ఈ ప్రాంతం పంటలకు నోచుకోలేదని ముఖ్యమంత్రి అన్నారు.భీమా -- నెట్టెంపాడు - కోయిల్‌సాగర్, జూరాల, పాలమూరు రంగారెడ్డి దశాబ్దాలైనా అడుగు ముందుకు పడలేదన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాతైనా పరిస్థితుల్లో మార్పు వస్తుందనుకున్నా ప్రయోజనం దక్కలేదన్నారు. మక్తల్ -- నారాయణపేట్ -- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేండ్లు పక్కనపెట్టారని ఆరోపించారు.అవకాశం వచ్చినప్పుడు ఎందుకు అభివృద్ధి చేసుకోవద్దని ప్రశ్నించారు. కొడంగల్ ప్రాంతంలో వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయి. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు అండగా నిలవాలి. ఒకవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులు చెల్లించుకుంటూనే మరోవైపు తెలంగాణను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసి, పరిశ్రమలు స్థాపించడం ద్వారా వేలాది యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. రాజేంద్రనగర్ నుంచి చేవెళ్ల, షాబాద్, పరిగి, కొడంగల్ ప్రాంతాలకు రహదారుల అభివృద్ధితో పాటు పరిశ్రమలు కూడా రానున్నాయని వివరించారు.ఎల్‌నినో ప్రభావం, తలెత్తిన పరిస్థితులను అవగాహన చేసుకోవాలని ముఖ్యమంత్రి మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో కారణంగా వర్షాలు లేక తీవ్రనీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తాయని పేర్కొంటూ రైతులు ఆరుతడి పంటలు వేయాలని ముఖ్యమంత్రి కోరారు.అందరం కలిసికట్టుగా ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొందామని, వచ్చే సంక్రాంతి పండుగ తర్వాత "ప్రజాబలం" అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. ప్రస్తుతం ఉత్పన్నమైన పరిస్థితుల్లో సన్నబియ్యం గురించి ప్రజలు ఆందోళన చెందవద్దని, ఒక సీజన్‌లో వడ్లు పండించకపోయినా ప్రభుత్వం వద్ద తగినన్ని నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.ఈ ఆత్మీయ సభలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు దామోదర రాజనర్సింహ , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , జూపల్లి కృష్ణారావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, సలహాదారు సుదర్శన్ రెడ్డి , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ఎంపీలు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు పెద్దఎత్తున హాజరయ్యారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు సత్తా

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 09, సత్య దీపిక ఉదయం:

70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ప్రత్యర్థి జట్లపై వరుస విజయాలు సాధిస్తూ ఛాంపియన్‌గా నిలిచి జిల్లా ఖ్యాతిని చాటింది. సైనిక్‌పురిలోని భవాన్స్ అరబిందో జూనియర్ కళాశాల వేదికగా 70వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా జరిగిన లీగ్ మ్యాచ్‌లలో ఆదిలాబాద్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఖమ్మం జట్టుపై 4-2, కరీంనగర్ జట్టుపై 4-0, నల్గొండ జట్టుపై 6-0 తేడాతో ఘన విజయాలు సాధించింది. నిజామాబాద్ జట్టుతో జరిగిన మరో మ్యాచ్‌లో 3-5 స్కోరుతో ఓటమి ఎదుర్కొన్నప్పటికీ, సమర్థవంతమైన ఆటతీరుతో సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. సెమీఫైనల్‌లో వరంగల్ జట్టుతో తలపడిన ఆదిలాబాద్ క్రీడాకారులు 4-0 స్కోరుతో విజయం సాధించి ఫైనల్‌లోకి ప్రవేశించారు. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో నిజామాబాద్ జట్టును ఎదుర్కొన్న ఆదిలాబాద్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి నాలుగు పరుగులు సాధించింది. అనంతరం ప్రత్యర్థి జట్టును ఒక్క పరుగు కూడా చేయకుండా కట్టడి చేసి 4-0 స్కోరుతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. తద్వారా రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది.ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ అండర్-19 సాఫ్ట్‌బాల్ కార్యదర్శి బి. బాబురావు విజేత క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు కనబరిచిన పట్టుదల, క్రమశిక్షణ, సమష్టి కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ పోటీలకు కోచ్‌గా అల్లూరి వామన్, మేనేజర్‌గా కోట యాదగిరి వ్యవహరించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మృతి చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు యూనియన్ ఆర్థిక భరోసా

- ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి - ఇచ్చిన హామీలను అమలు చేయాలి - మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్.

బెల్లంపల్లి, నవంబర్ 09, సత్య దీపిక ఉదయం:

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మృతి చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి యూనియన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని నంబర్ 2 ఇంక్లైన్‌కు చెందిన ఆటో డ్రైవర్ శ్రీనివాస్ మృతి చెందగా, ఆయన 11వ రోజు కార్యక్రమం సందర్భంగా కుటుంబ సభ్యులకు యూనియన్ తరఫున రూ.3,000 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ప్రాణదంపాల బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ దాసరి కుమారస్వామి యూనియన్ సభ్యుడిగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని యూనియన్ సభ్యుల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం అమలుతో ఆటో డ్రైవర్ల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడిందని, ఇప్పటికే పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఇంధన ఖర్చులు, వాహనాల నిర్వహణ భారంతో ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేసి ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌తో పాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



డిసిసి ఉపాధ్యక్షునికి కాలనీవాసుల ఘన సన్మానం

...సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తా .. కౌన్సిలర్ రాజుర సత్యం

ఖానాపూర్ నవంబర్ 9సత్య దీపిక ఉదయం

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ,డిసిసి ఉపాధ్యక్షులు రాజుర సత్యం ,శైలజ దంపతులను 11వ వార్డు కాలనీవాసులు ఆదివారం ఘనంగా సన్మానించారు. సుమారు మూడు కోట్ల రూపాయలతో



కాలనీ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో కాలనీవాసులు సత్యం దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సత్యం మాట్లాడుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ సహకారంతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని, వాటిని కాలనీలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తీరుస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీ కంటి వైద్య సహాయకురాలు చిత్రలతా రెడ్డిమల్ల మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణంతో మురుగునీరు, దోమల, పందుల బెడద తీరిందని అహర్నిశలు ప్రజల సేవ కోసం ముందుంటున్న కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు సీనియర్ జర్నలిస్టు, కంటి వైద్య సహాయకులు రెడ్డిమల్ల యేసుదాస్, మేస్త్రి చంద్రయ్య, సాగర్, క్రాంతి కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరమణ, అల్ హజ్, ప్రసన్న, సుమా, శంకరమ్మ, తదితరులు ఉన్నారు .

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి





● 2వ విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించాలి ●అర్హులైన పేదలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలి ● అనర్హుల స్థానంలో అర్హులైన పేదలను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలి ● ఈ నెల 12వ తేదీన కొత్త పింఛన్ల మంజూరు ● పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలి ● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి కిషన్,గృహ నిర్మాణ శాఖ పి.డి. బన్సీలాల్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లతో ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని, అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని వేగవంతం చేయాలని తెలిపారు. 2వ విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించాలని, సంబంధిత ప్రజాప్రతినిధుల నుంచి వివరాలు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అనంతరం అర్హులైన పేదలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. ఇండ్లు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలు సేకరించి, పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని,అనర్హుల స్థానంలో అర్హులైన పేదలను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. హౌసింగ్ ఏఈలు ప్రతి ఇంటి నిర్మాణాన్ని దశల వారీగా ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, పూర్తయిన ఇళ్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నిర్మాణాల పురోగతిని స్పష్టంగా చూపించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు జాబ్ కార్డుల వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక, సిమెంట్ తదితర నిర్మాణ సామగ్రి, సదుపాయాలు అందుబాటులో ఉన్నందున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ఆశించిన పురోగతి సాధించాలని తెలిపారు.చేయూత పింఛన్ల పంపిణీ సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, ఈ నెల 12వ తేదీలోగా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, 12 నుంచి 18వ తేదీ వరకు సంబంధిత ప్రజాప్రతినిధుల సమక్షంలో పింఛన్ల మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని తెలిపారు. అర్హులైన పింఛనుదారుల ఖాతాలలో ఈ నెల 19వ తేదీన నగదు జమ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతాలలో రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వరి సాగును తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని, సాగునీటి చెరువులు, కాలువలలో పూడికతీత పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పశువులకు అవసరమైన పశుగ్రాసం, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ తమ పనితీరును మెరుగు పరచుకోవాలని, సరైన కొలతల పుస్తకం (ఎం.బి.) నమోదు చేయకుండా బిల్లులు సమర్పించినా, చెల్లింపులు చేసినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ నిర్వహించి గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పనుల పురోగతి,పెండింగ్ సమస్యలపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా, అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చందాలతో కట్టిన మరుగుదొడ్లు ... నిరుపయోగం

❄ ప్రజల సహకారంతో కట్టినా.. నిర్వహణపై పట్టింపేది? ❄ శుభ్రం చేసేవారికి జీతాలు ఇచ్చే దిక్కులేక దుస్థితి.. మహిళలు, వృద్ధులు, వికలాంగుల అవస్థలు ❄ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన నిర్లక్ష్యపు నీడలు ❄ అత్యవసరమైతే అంతే సంగతులు ❄ ఉపయోగంలోకి తీసుకొని రావాలని అధికారులను కోరుతున్న ప్రజలు

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రూపంలో గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చుతున్న మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణలో మాత్రం అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆదాయం ఆర్జించడంలో ముందున్న రిజిస్ట్రేషన్ వ్యవస్థ.. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాల నిర్వహణలో మాత్రం వెనుకబడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మంచిర్యాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాలు, గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది ప్రజలు భూముల క్రయవిక్రయాలు, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు, మ్యారేజ్ సర్టిఫికెట్లు, రుణాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు తదితర పనుల నిమిత్తం వస్తుంటారు. వీరిలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు కూడా అధిక సంఖ్యలో ఉంటారు.రిజిస్ట్రేషన్ కోసం ముందస్తుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్నప్పటికీ, డాక్యుమెంట్ల పరిశీలన, ఇతర అధికారిక ప్రక్రియలు పూర్తయ్యేందుకు ఒక్కోసారి గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఇలాంటి సమయంలో అత్యవసరంగా మరుగుదొడ్లకు వెళ్లాల్సి వచ్చినా ఉపయోగించుకునే పరిస్థితి లేక మహిళలు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చందాలు వేసి నిర్మించినా .. నిర్వహణ గాలికి!

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిసరాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డాక్యుమెంట్ రైటర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్వచ్ఛందంగా చందాలు వేసుకుని మరుగుదొడ్లను నిర్మించినట్లు తెలుస్తోంది. అయితే వాటి నిర్మాణంతో తమ బాధ్యత ముగిసినట్లుగా కాకుండా, నిరంతర నిర్వహణ కూడా అవసరమనే విషయాన్ని సంబంధిత యంత్రాంగం విస్మరిస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే రిజిస్ట్రేషన్ కేంద్రం పరిసరాల్లో ప్రజలకు ఉపయోగపడేలా నిర్మించిన మరుగుదొడ్లను శుభ్రం చేయించేందుకు, నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు కనీస సహకారం కూడా అందడం లేదని వారు వాపోతున్నారు.

క్లీన్ చేసే వారికి జీతాలు లేక.. అధ్వానంగా మారిన వసతులు!

మరుగుదొడ్లను ప్రతిరోజూ శుభ్రం చేసే సిబ్బందికి వేతనాలు చెల్లించే బాధ్యతను ఎవరు తీసుకోవాలనే దానిపై స్పష్టత లేకపోవడంతో, వాటిని శుభ్రం చేసేందుకు సిబ్బంది ముందుకు రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. శుభ్రత సిబ్బందికి జీతాలు చెల్లించే వ్యవస్థ లేకపోవడం కూడా మరుగుదొడ్లు అధ్వానంగా మారడానికి ప్రధాన కారణమని పేర్కొంటున్నారు. ఫలితంగా నిర్మించిన సౌకర్యాలు ప్రజలకు ఉపయోగపడకపోగా, నిరుపయోగంగా మారుతున్నాయి. లక్షల్లో ఆదాయం సమకూరే రిజిస్ట్రేషన్ కేంద్రం పరిసరాల్లో కనీసం మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచలేని పరిస్థితి నెలకొనడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మహిళల ఇబ్బందులు పట్టించుకునేదెవరు?

దూర ప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ పనుల కోసం వచ్చే మహిళలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. అత్యవసర సమయంలో ఉపయోగించుకునేందుకు పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడం వారి పాలిట శాపంగా మారింది. వృద్ధులు, వికలాంగులు సైతం కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. ప్రజల అవసరాల కోసం నిర్మించిన సౌకర్యాలే నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారడం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ఆదాయం ప్రభుత్వానికి.. నిర్వహణ బాధ్యత ఎవరిది?

ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం సమకూర్చే రిజిస్ట్రేషన్ కేంద్రానికి వచ్చే ప్రజలకు కనీస మరుగుదొడ్ల సౌకర్యం కూడా సక్రమంగా అందుబాటులో లేకపోవడం విచారకరం. మరుగుదొడ్ల నిర్మాణానికి స్థానిక డాక్యుమెంట్ రైటర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు చందాలు అందించినప్పుడు, వాటి నిర్వహణకు సంబంధిత శాఖలు, మున్సిపల్ యంత్రాంగం ఎందుకు సమన్వయం చేసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మించడం ఒక ఎత్తయితే, వాటిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచడం మరో ముఖ్యమైన బాధ్యత. ఆ బాధ్యతను ఎవరు నిర్వర్తించాలనే దానిపై అధికారులు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉంది.ఇప్పటికైనా సంబంధిత రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, మున్సిపల్ యంత్రాంగం స్పందించాలి. మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యతను స్పష్టంగా నిర్ణయించి, శుభ్రత సిబ్బందిని నియమించి, వారికి క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. నీటి సౌకర్యం కల్పించి ప్రతిరోజూ శుభ్రం చేయించడంతో పాటు మహిళలు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలి.ప్రజల సహకారంతో నిర్మించిన మరుగుదొడ్లను కూడా నిర్వహించలేని పరిస్థితి ఎందుకు? ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే కార్యాలయం పరిసరాల్లోనే కనీస వసతులు కరువైతే సామాన్యుల పరిస్థితి ఏమిటి? ఆదాయం ఆర్జించడమే కాదు.. ప్రజలకు సౌకర్యాలు కల్పించడం, ఉన్న వసతులను కాపాడటం కూడా అధికార యంత్రాంగం బాధ్యత కాదా? ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

రెండో వార్షికోత్సవం

తాండూరు, నవంబర్ 09, సత్యదీపిక ఉదయం :

సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రెండో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లా తాండూర్



మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టిఐ కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి, తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ ఆదేశాల మేరకు ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ పార్వతి అజయ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధమని,ప్రభుత్వ పాలనలో పారదర్శకత,జవాబుదారీతనం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు ప్రతి పౌరుడు ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని,తమ హక్కుల సాధనలో చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవినీతి రహిత సమాజ నిర్మాణం, ప్రజల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కమిటీ నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కమిటీని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ తాండూర్ మండల అధ్యక్షుడు చింతల సంతోష్, ఉపాధ్యక్షుడు తోగరి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంపెల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆత్మగౌరవంపై ప్రభుత్వ పెత్తనమా?

- జీవో నెం.14ను తక్షణమే రద్దు చేయాలి.. - ఆత్మగౌరవ భవనాలపై కులసంఘాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలి: జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్

మంచిర్యాల, నవంబర్ 9, సత్యదీపిక ఉదయం :

బీసీల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం తగదని, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.14ను తక్షణమే రద్దు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి



నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు మాట్లాడుతూ.. నిబంధనల పేరుతో బీసీల స్వయం ప్రాతినిధ్యాన్ని దెబ్బతీయడం సరికాదని, ఈ జీవో బీసీల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఉందని పేర్కొన్నారు.ఆత్మగౌరవ భవనాల్లో సమావేశాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునే విషయంలో కుల సంఘాల ధర్మకర్తల మండళ్లకు పూర్తి స్వేచ్ఛ కల్పించడంతోపాటు శాశ్వత హక్కులు కల్పించాలని కోరారు. బీసీలకు రాజకీయ పదవుల్లో అవకాశాలు కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం, ఆత్మగౌరవ భవనాల విషయంలో జోక్యం చేసుకోవడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా జీవోను ఉపసంహరించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా బీసీ నాయకుడు గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, రాయ మల్లు, నాగేష్ తదితరులు ఉన్నారు.

వ్యాపారస్తులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల,నవంబర్09, సత్యదీపిక ఉదయం :

మంచిర్యాల పట్టణంలో దీపావళి పండుగను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి వేంకటేశ్వర టాకీస్ రోడ్, మార్కెట్ రోడ్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి దుకాణాన్ని సందర్శించి వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని,వ్యాపారస్తులకు వ్యాపారాభివృద్ధి, ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, రంగ శ్రీశైలం,అమిరిశెట్టి రాజ్ కుమార్,కార్పొరేటర్బోట్ల అనిత, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బేర సత్యనారాయణ, ఆకుల అశోక్ వర్ధన్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు,రాకేష్ రెన్వ, వైద్య శ్రీధర్, జయరామ రావు, రాకేష్ రెన్వ, నాంపల్లి శ్రీనివాస్,అవిడపు రాజబాబు, బుద్దారపు రాజమౌళి ,తదితరులు పాల్గొన్నారు



ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల భద్రపరిచే గోదాంను
తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ టౌన్ , నవంబర్09, సత్యదీపిక ఉదయం :

ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల భద్రపరిచే గోదాంను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తనిఖీ చేశారు. గోదాంలో యంత్రాల భద్రత, నిల్వ ఏర్పాట్లను



పరిశీలించి, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంకట మాధవరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి స్వాతి, తహసీల్దార్ రాజు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్జిల పరిష్కారం సత్వరమే చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, నవంబర్09,సత్యదీపిక ఉదయం :



ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ , అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ఎల్నినో నేపథ్యంలో పంట రుణాల వడ్డీ మాఫీ చేసి రెన్యువల్ చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పత్తికి, మిర్చికి 50 వేల రూపాయలు, వరి పంటకు 30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని, పంటల బీమా పథకం అమలు చేయాలని, కూరగాయల, పండ్ల తోటలను కోతుల బెడద నుంచి రక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం మోటమర్రి గ్రామ సర్పంచ్ ఎం. సురేష్ గ్రామ పరిధిలోని ఇసుక క్వారీ నుండి ఇసుక రవాణా కొరకు అధికారికంగా అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మైన్స్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెనుబల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ కొండ్రుపాడు పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుని కేటాయించవలసిందిగా కోరుతూ గ్రామ పెద్దలు దరఖాస్తు సమర్పించగా,జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ ప్రాధాన్యత క్రమంలో సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.జి.ఓ 59 దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సంబంధిత జిల్లా అధికారులను అడిగి, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నవంబర్ 20వ తేదీలోగా పూర్తి చేయాలనీ, భూమి విస్తీర్ణం, హద్దులు,భూమి స్వభావాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు,



వైద్య సదుపాయాల మెరుగుదలకు
ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేసిన 2 నూతన అంబులెన్సులను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్, ఆర్.ఎం.ఓ. శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాణేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డిఎంఎఫ్) నిధుల నుంచి వైద్య రంగానికి 9 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన వైద్య పరికరాలకు మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. వెంటిలేటర్ల కొరతను అధిగమించేందుకు 10కి పైగా నూతన వెంటిలేటర్లను కొనుగోలు చేయడం జరిగిందని, మాతా శిశు ఆసుపత్రి కోసం 4, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కోసం 6 చొప్పున మొత్తం 10 వెంటిలేటర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 4 కోట్ల రూపాయలకు పైగా విలువైన వైద్య పరికరాల కొనుగోలు పూర్తయిందని, అదనంగా 4.2 కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా, త్వరలోనే మరిన్ని ఆధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు మెరుగైన శస్త్రచికిత్స సేవలు అందించేందుకు సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో 2 ల్యాపరోస్కోపీ యూనిట్లను కొనుగోలు చేయడం జరుగుతుందని, వీటి ద్వారా తక్కువ రక్తస్రావంతో శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. హెచ్ఐవి, హెపటైటిస్-బి వంటి హైరిస్క్ రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు మాతా శిశు ఆసుపత్రిలో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన నిధులు ఇప్పటికే మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలు, శస్త్రచికిత్స సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయవలసిన పరిస్థితులు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో రోజుకు సుమారు 1 వేయి 700 నుంచి 2 వేల మంది వరకు అవుట్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారని, ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయిన అనంతరం ఆసుపత్రిలో మొత్తం పడకల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కొత్త ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు సాధారణ ఆక్సిజన్ సిలిండర్లపై ఆధారపడకుండా లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ట్రామా కేర్, క్రిటికల్ కేర్, ఐసియూ, మాతా శిశు వైద్య సేవలు, సాధారణ శస్త్రచికిత్సలు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్ తదితర అన్ని రకాల వైద్య సదుపాయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు పి.ఎం. రాహత్ పథకం అమలులో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగానికి అందిస్తున్న సహకారంతో ఇద్దరు న్యూరాలజిస్టులు, ఒక యూరాలజిస్టు నియామకం జరిగిందని, సూపర్



స్పెషాలిటీ వైద్య సేవలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు 15 పి.జి. సీట్లు మంజూరయ్యాయని, గైనకాలజీ, పిడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలలో వైద్య విద్యార్థులకు పి.జి. విద్యనభ్యసించే అవకాశం కలిగిందని తెలిపారు. వచ్చే ఏడాది సర్జరీ, అనస్థీషియా తదితర విభాగాలలో పి.జి. సీట్లు, భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ కోర్సులు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కార్డియాలజిస్టు నియామకంతో పాటు క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. లక్షెట్టిపేట ఆసుపత్రిలో ప్రస్తుతం రోజుకు కనీసం 300 మంది నుంచి 500 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారని, సీజన్‌లో రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. వైద్య కళాశాల, ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి జనవరి 26, 2027వ తేదీ నాటికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసి కొత్త భవనంలో వైద్య సేవలు ప్రారంభించే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు అత్యంత అవసరమైన రంగాలు వైద్యం, విద్య అని, ఈ రంగాలలో ప్రభుత్వ సేవలను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది పరిమిత వనరులతోనూ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన



నిర్మాణ పనులు మరో 2, 3 నెలలలో పూర్తయితే ప్రస్తుతం ఉన్న సమస్యలలో దాదాపు 50 శాతం పరిష్కారమవుతాయని తెలిపారు. క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు చేసి, కార్డియాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధులకు జిల్లాలోనే మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లో లభించే ఆధునిక వైద్య సదుపాయాలను ఇక్కడే అందుబాటులోకి తీసుకువచ్చి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్స్ వారు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో పని చేయాలని, రోగులను అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తూ, కమీషన్ల కోసం ప్రయత్నించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. అంబులెన్స్ సేవల నిర్వహణ, వివిధ మండలాల నుంచి ఆసుపత్రులకు రోగులను తరలించే దూరాలు, ఛార్జీలపై రాబోయే 10 రోజులలో సంబంధిత అధికారులతో సమావేశమై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి 2 అంబులెన్సులను అందించడం జరిగిందని, అంతర్ జిల్లా రోగుల తరలింపుతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన ప్రారంభోత్సవాన్ని జనవరి 26వ తేదీన నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత విస్తరించి జిల్లాను వైద్య రంగంలో ఆదర్శంగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల్లో
సీపీ ఆకస్మిక తనిఖీలు

మంచిర్యాల,నవంబర్09, సత్యదీపిక ఉదయం :

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అర్ధరాత్రి మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి, క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్‌తో కలిసి రైల్వే స్టేషన్ పరిసరాలను సందర్శించిన సీపీ, రైల్వే సిబ్బంది,



దుకాణాల యజమానులు, ప్రయాణికులతో భద్రతా పరిస్థితులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న రాత్రి పెట్రోలింగ్,నిఘా చర్యలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పర్యవేక్షణను పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దుకాణాలు,ఇతర వ్యాపార సంస్థలు నిర్ణీత సమయపాలన పాటిస్తున్నాయా లేదా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.రాత్రి వేళల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పోలీస్ నిఘా కొనసాగించాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు పాల్గొన్నారు.

కార్మిక--కర్షక ఐక్యతతోనే
హక్కుల సాధన
- నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు..
ప్రారంభరోజు భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలి: సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

మంచిర్యాల,నవంబర్ 9, సత్యదీపిక ఉదయం :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మిక--కర్షక ఐక్యతను మరింత బలోపేతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరగనున్న అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా సోమవారం మంచిర్యాలలో కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల మార్పులు, నాలుగు కార్మిక కోడ్‌ల అమలు, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలు సామాన్య ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయని విమర్శించారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలకే ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆరోపించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రకు నిలయమైన నల్లగొండలో నిర్వహిస్తున్న ఈ జాతీయ మహాసభల ప్రారంభం సందర్భంగా నవంబర్ 15న లక్షలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఉద్యోగులు, కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యుడు చల్లూరి దేవదాస్, అడ్లూరి అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి అధికారుల ప్రత్యేక దృష్టి సారించాలి
: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

ప్రజావాణి లాగిన్లోని దరఖాస్తులన్నింటినీకి నిబంధనల ప్రకారం తగిన సమాధానాలు పంపేలా



అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు తో కలిసి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సంబంధ, ఇతర సమస్యలపై జిల్లా స్థాయిలో 11, మండల స్థాయిలో 9 దరఖాస్తులు రావడం జరిగిందని వెల్లడించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, తక్షణమే వాటిని క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ఎక్కడా ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అలాగే నిర్దేశిత లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం యథావిధిగా, సకాలంలో పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలికల, బాలుర హాస్టళ్లలో మెనూ అమలు, రికార్డుల నిర్వహణ, మౌలిక వసతులపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా భోజన వసతులు, ఇతర అంశాలపై ఫిర్యాదులు వచ్చినందున ప్రత్యేక కాంప్లెక్సులు, హాస్టళ్లలో క్షుణ్ణంగా పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. హాస్టళ్ల తనిఖీలలో ఏవైనా లోపాలు లేదా ఇబ్బందులు గుర్తిస్తే, వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి తక్షణ విచారణ చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్ఓ ప్రవంతి, డీఆర్డీఓ రవీందర్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, సిబ్బంది, అర్జిదారులు, తదితరులు పాల్గొన్నారు

బుగ్గరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న మంచిర్యాల జిల్లా డీసీపీ ఏ. భాస్కర్
పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక అభిషేకాలు.

బెల్లంపల్లి, నవంబర్ 09, సత్య దీపిక ఉదయం:

మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఏ. భాస్కర్ సోమవారం ఉదయం బుగ్గరాజరాజేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన డీసీపీ



ఏ. భాస్కర్‌కు దేవాలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించి, పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామివారి దర్శనం అనంతరం డీసీపీకి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

అనంతరం దేవాలయ కార్యనిర్వహణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా డీసీపీ ఏ. భాస్కర్‌ను శాలువాతో సత్కరించి ఆలయ మర్యాదలతో గౌరవించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య డీసీపీకి ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ సందర్శన సందర్భంగా భక్తి భావంతో స్వామివారిని దర్శించుకోవడం, ఆలయ అర్చకులు అందించిన పూర్ణకుంభ స్వాగతం, తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.